నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

శుక్రవారం 31 మే 2024 www.navatelangana.com

సీతారాం పల్లి గ్రామాన్ని సందర్శించాలి



కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్ 58

సీతారాంపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సందర్శించి గుడిలోకి రానివ్వని వ్యక్తుల ను వెంటనే శిక్షించాలి అని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెల్లి బాలకిషన్ అన్నారు.గురువారం సిద్దిపేట రూరల్ మండలం సీతారాం పల్లి గ్రామంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ మాదిగ కులానికి చెందిన స్వాములు మాలాధారణ చేసి గుడిలోకి ప్రవేశిస్తే మీ తాతలు రాలే, మీ తండ్రులు రాలే మీరు వస్తారా అని కులం దురహంకారంతో స్వాములను గెంటేసిన దొంగల శ్రీకాంత్ రెడ్డి, గుర్రం భూమిరెడ్డి, చింతల మహేష్ గౌడ్ లు కులం పేరుతో దూషిస్తూ గుడి నుంచి బయటికి వెళ్లకొట్టిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఏ వో కి మెమరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మరాటి కృష్ణమూర్తి, జిల్లా నాయకులు, కొండం సంజీవ్, జిల్లా కార్యదర్శి నవీన్, జిల్లా నాయకులు సిహెచ్ దశరథ, కొండని రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల్లో నిజాం కాలం నాటి నాణ్యాలు లభ్యం



నవతెలంగాణ-మద్దూరు


ఉపాధి హామీ చట్టం పనుల్లో నిజాం కాలం నాటి నాణ్యాలు లభ్యమైన ఘటన మండలంలోని నర్సాయిపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఉపాధి హామీ చట్టంలో భాగంగా చల్ల మల్లారెడ్డి, వ్యవసాయ భూమిలో పనులు చేస్తున్న కూలీలకు ఓ రాతి పాత్ర దొరికింది. దీంతో తొలుత రాతి పాత్రను ఓపెన్ చేసేందుకు కూలీలు భయపడ్డారు. కొంతమంది కూలీలు దానిని తెరిచి చూశారు. ఆ పాత్రలో పురాతన కాలం నాటి 25 వెండి నాణేలు, రెండు వెండి ఉంగరాలు లభ్యమయ్యాయి. సమాచారం అందుకున్న చేర్యాల సీఐ శ్రీను, మద్దూరు తహసీల్దార్ అనంతరెడ్డి, ఎంపీడీవో రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, అధికారులు గ్రామానికి చేరుకొని, కూలీలకు దొరికిన నాణ్యాలను పరిశీలించారు. ఇవి నిజాం కాలం నాటి నాణ్యాలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ నాణ్యములు, ఉంగరాలను పురావస్తు శాఖకు పంపించనున్నట్లు అధికారులు తెలిపారు.

పత్తి విత్తన పరేషాన్



- ఉమ్మడి మెదక్ జిల్లాకు 15.50 లక్షల ప్యాకెట్లు అవసరం
- డీలర్ల వద్ద స్టాక్ ఉన్నది 7 లక్షల ప్యాకెట్లే
- కల్తీ విత్తనాల్ని అంటగడుతున్న వ్యాపారులు
- కర్ణాటక నుంచి లూస్, కల్తీ విత్తనాల రాక
- టాస్క్‌ఫోర్స్ బృందాల తనిఖీలు అంతంతే
- బ్రాండ్ పేరిట అధిక ధరకు విక్రయాలు

జిల్లా	సాగు విస్తీర్ణం	కావాల్సిన విత్తనాలు	అందుబాటులో ఉన్నవి	జిల్లాకు రావాల్సినవి
సంగారెడ్డి	360150	7.20 లక్షల ప్యాకెట్లు	376422 ప్యాకెట్లు	3 లక్షల ప్యాకెట్లు
సిద్దిపేట	351050	7.1 లక్షల ప్యాకెట్లు	351000 ప్యాకెట్లు	3.50 లక్షల ప్యాకెట్లు
మెదక్	40619	80 వేల ప్యాకెట్లు	32088 ప్యాకెట్లు	48 వేల ప్యాకెట్లు



రైతులకు పత్తి విత్తన పరేషాన్ వచ్చింది. నిన్నటి వరకు పచ్చిరొట్ట విత్తనం కోసం పడిగాపులుగాసిన రైతులు ఇప్పుడు నాణ్యమైన పత్తి విత్తనాల కోసం పరుగులు పెడుతున్నారు. సాగు విస్తీర్ణానిక సరిపడ విత్తన ప్యాకెట్లు లేకపోవడంతో వ్యాపారులు బ్లాక్ చేసి అధిక ధలరకు అమ్ముతున్నారు. రైతులకు మాయమాటలు చెప్పి కల్తీ విత్తనాల్ని బ్రాండ్ల పేరు చెప్పి అంటకడుతున్నారు. కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి లూస్, కల్తీ విత్తనాలు జిల్లాకు వచ్చి చేరాయి. వ్యాపారులు, డీలర్లు రహస్య ప్రాంతాల్లో నిల్వ చేసి అదును చూసి రైతులకు అమ్మేస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో వరికి సమాంతరంగా పత్తి పంట సాగవుతోంది. వర్షాధారమైన పంట కావడంతో అధిక మంది రైతులు పత్తి సాగు వైపు మొగ్గు చూపుతున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో ఏటేటా పత్తి సాగు పెరుగుతోంది. ఈ ఏడాదిలో సంగారెడ్డి జిల్లాలో 3.60 లక్షల ఎకరాల్లో పత్తి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. సిద్దిపేట జిల్లాలోనూ 3.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతుందని బావిస్తున్నారు. మెదక్ జిల్లాలో మాత్రం అతి తక్కువగా 40619 ఎకరాల్లోనే పత్తి సాగవనుంది. ఖరీఫ్ సీజన్‌లో మాత్రమే పత్తి సాగవుతుంది. ఇప్పటికే మూడు జిల్లాల్లోని రైతులు వేసవి దుక్కులు దున్ని పెట్టారు. నైరుతీ రుతుపవనాలతో వర్షాలు కురియగానే రైతులు పత్తి విత్తనాల్ని విత్తుకుంటారు. జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురియనుండడంతో రైతులు సాగుకు సన్నద్దమై విత్తనాల్ని సేకరిస్తున్నారు. నమ్మకమైన స్థానిక విత్తన వ్యాపారులు, డీలర్ల నుంచి విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ దిగుబడులు వచ్చే విత్తనాల్ని తక్కువ ధరకే అమ్ముతున్నామంటూ కల్తీ, నాసిరకం విత్తనాల్ని కూడా రైతులకు అంటగడుతున్న పరిస్థితి ఉంది. కల్తీ విత్తనాల అమ్మకాలు జోరుగా సాగుతున్నా అడ్డుకట్ట వేసే పరిస్థితి లేదు. కల్తీ విత్తన దందా పెద్ద నెట్‌వర్క్‌గా ఉందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి.

15.50 లక్షల పత్తి ప్యాకెట్లు అవసరం

ఉమ్మడి మెదక్ జిల్లాలో సాగయ్యే పత్తి విస్తీర్ణాన్ని బట్టి 15.50 లక్షల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరముంటుందని మూడు జిల్లాల వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. పత్తి సాగులో ఎకరం విస్తీర్ణానికి రెండు పత్తి ప్యాకెట్ల విత్తనాల్ని విత్తుకుంటారు. అధిక వర్షాల వల్ల విత్తనాలు మొలకెత్తకపోయినా విత్తనాలు వేశక వర్షాలు పడక మొలకలు రాకపోయినా మరో సారి రైతులు విత్తనాల్ని విత్తుకోవడం ప్రతి సారి జరుగుతునే ఉంటది. సంగారెడ్డి జిల్లాలో పత్తి సాగు 3.60 లక్షల ఎకరాలు కాగా 7.20 లక్షల పత్తి ప్యాకెట్లు అవసరమని వ్యవసాయ శాఖకు జిల్లా అధికారులు ప్రతిపాదనలు పంపారు. . ఇప్పటి వరకు జిల్లాలో 376422 పత్తి విత్తన ప్యాకెట్లు డీలర్ల వద్ద అందుబాటులో పెట్టారు. రైతులు ఇప్పటికే 85107 ప్యాకెట్ల విత్తనాల్ని కొనుగోలు చేశారు. మరో 3 లక్షల విత్తన ప్యాకెట్లు జిల్లాకు రావాల్సి ఉంది. సగం విత్తనాలు మార్కెట్‌లో అందుబాటులో లేకపోవడంతో డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మెదక్ జిల్లాలో 40619 ఎకరాల్లో పత్తి వేయనున్నందున 80 వేల పత్తి ప్యాకెట్లు అవసరముందని అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఇప్పటి వరకు డీలర్ల వద్ద 32088 విత్తన ప్యాకెట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరో 48 వేల విత్తన ప్యాకెట్లు జిల్లాకు రావాలి. సిద్దిపేట జిల్లాలో పత్తి 3.50 లక్షల ఎకరాల్లో సాగు కానున్నందున ఇక్కడ 7 లక్షల పత్తి ప్యాకెట్లు అవసరముందని నివేదిక పంపారు. ఇప్పటి వరకు సగం విత్తనాలే అందుబాటులోకి వచ్చాయి. మూడు జిల్లాల్లో కలిపి 7 లక్షల పత్తి విత్తన ప్యాకెట్ల కొరత ఉంది.

బ్రాండ్ల పేరిట అధిక ధరలు

పత్తి సాగులో విత్తన ఎంపిక చాలా కీలకం. బీటీ, నాన్ బీటీ విత్తనాల గురించి రైతులు తెల్సుకోవాలి. ఉత్పత్తుల సామర్థ్యం, దిగుబడి, వ్యాధి నిరోధకత, తెగుళ్లను తట్టుకోవడం, మంచి పీచు నాణ్యత కల్గి ఉండడం మంచిది. ఇందు కోసం మార్కెట్లో ప్రభుత్వం గుర్తింపు పొందిన బీజీ విత్తనాలున్నాయి. మేలు రకం పత్తి విత్తనాల ప్యాకెట్(475 గ్రాములు) ఒక ప్యాకెట్ ధర రూ.740 నుంచి 860 వరకు ఉంది. వీటి ధరల్ని ఇటీవల పెంచడంతో రైతులపై భారం పడింది. మంచి బ్రాండ్ల విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. ఒక్కో ప్యాకెట్‌ను రూ.1300 నుంచి రూ.1500 వరకు విక్రయిస్తున్న పరిస్థితి ఉంది. సదాశివపేట, జోగిపేట, నారాయణఖేడ్, జహీరాబాద్, తూప్రాన్, గజ్వేల్, దుబ్బాక, చేర్యాల, సిద్దిపేట, హుస్నాబాద్ వంటి ప్రాంతాల్లో పత్తి విత్తనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. బీటీ-2 విత్తనాల్లో మంచి కంపెనీ అంటూ అధిక ధరలకు అమ్ముతున్నారు. స్టాక్ లేనందున బ్లాక్ నుంచి తెప్పించి ఇస్తామని, అది కూడా అడ్వాన్స్ డబ్బులు పంపితేనే విత్తనాలు దొరుకుతాయంటూ బేరసారాలాడుతున్నారు. షాపుల్లో స్టాక్ పెట్టకుండా తమకు అనుకూలమైన చిన్న కొట్లు, గదుల్లో పెట్టి చాటుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

నకిలీ విత్తనాల బెడద

పత్తి రైతులకు నకిలీ విత్తనాల బెడద తప్పట్లేదు. జర్మినేషన్ లేని విత్తనాలను ప్యాకెట్లలో నింపి వాటికి రకరకాల బ్రాండ్లు ముద్రించి రైతులకు విక్రయిస్తున్నారు. దిగుబడి బాగా వస్తుందని, తెగుళ్లను తట్టుకుంటుందని, పత్తి పీచు నాణ్యతగా ఉంటుందని నమ్మబలుకుతున్నారు. తక్కువ ధరకు ఎక్కువ దిగుబడి ఇచ్చే విత్తనాలంటూ అమ్ముతున్నారు. చాలా చోట్ల మధ్య దళారులు రైతుల వద్దకెళ్లి లూస్, కల్తీ విత్తనాల్ని అంటకడుతున్నారు. మంచి పేరున్న కంపెనీ ప్యాకెట్ ధరతో రెండు ప్యాకెట్లు వస్తాయంటూ ఆశ చూపుతున్నారు. కర్ణాటక, ఇతర ప్రాంతాల నుంచి ఇప్పటికే గ్రామాలకు కల్తీ విత్తనాలు వచ్చినట్లు తెలుస్తోంది. నిషేధిత కల్తీ బీటీ-3 విత్తనాల్ని కూడా రైతులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉంది.

టాస్క్‌ఫోర్స్ తనిఖీలు అంతంతే

మూడు జిల్లాల్లోనూ వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రమే. ఒక డివిజన్ వ్యవసాయ అధికారుల్ని మరో డివిజన్‌లో తనిఖీలు చేస్తున్నారు. వ్యవసాయ శాఖలో పనిచేసే అధికారులు విత్తన వ్యాపారులు, డీలర్లు, కంపెనీల ప్రతినిధుల్ని శాషించే పరిస్థితిలేదనే చెప్పాలి. కంపెనీలు, డీలర్లు ఇచ్చే మాముళ్లతో చూసీ చూడనట్లు వదిలేస్తున్న పరిస్థితి. సదాశివపేటలో కల్తీ, నాణ్యతలేని విత్తనాలు అమ్మే, అధిక ధరలు వసూలు చేసే దుఖానాల్ని కాకుండా నిబంధనలు పాటించే షాప్‌ను వ్యవసాయ జిల్లా అధికారి తనిఖీ చేయడాన్ని స్థానిక రైతులు తప్పుపడుతున్నారు. గట్టి నిఘా పెట్టి దాడులు చేసి కేసులు నమోదు చేయాలని రైతులు కోరుతున్నారు.

జీరో దందా సాగుతుంది

: రాజయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు



జిల్లాలో పత్తి విత్తనాల జీరో దంద నడుస్తోంది. విత్తన డీలర్లు ఏ రైతుకు ఏ కంపెనీ పత్తి ప్యాకెట్లు ఎన్ని విక్రయిస్తున్నాడో ప్రతి రోజూ రికార్డులు రాయాలి. చాలా చోట్ల అవేవి ఉండట్లేదు. ఎంఆర్‌పీ కంటే ఎక్కువ ధర తీసుకుంటూ రసీదు మాత్రం ఎంఆర్‌పీ ధరే రాస్తున్నారు. రైతులకు తెల్వని పేర్లు చెప్పి కల్తీ విత్తనాల్ని అమ్ముతున్నారు. సదాశివపేటలో పత్తి విత్తన కల్తీ దందాను అరికట్టి రైతుల్ని ఆదుకోవాలి.

సంస్కరణలతో కార్మికులకు, ప్రజలకు తీవ్ర నష్టం

- సంస్కరణలపై పోరాటాలు ఉధృతం
- సీటీయూ కృషి వల్లనే ఐక్య పోరాటాలు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్



నవ తెలంగాణ-పటాన్ చెరు

సంస్కరణల వల్ల కార్మికులకు, ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ అన్నారు. గురువారం పట్టణంలోని ఐలా భవన్‌లో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నూతన ఆర్థిక విధానాలు, కార్మిక వర్గ పాత్రపై జరిగిన సెమినార్‌లో మల్లికార్జున్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానల వల్ల పెట్టుబడుదారులకే ప్రయోజనం తప్ప, దేశానికి, ప్రజలకు, కార్మికులకు, రైతులకు ఎవరికీ ప్రయోజనం లేదన్నారు. కొద్ది మంది బడా బాబులకు మాత్రమే ఆస్తులు పెరిగాయని, మిగతా వాళ్ళ ఆస్తులు తగ్గాయని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ విధానాలపై కార్మికులు నిత్యం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయూ 54 సంవత్సరాల నుంచి దేశంలో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని గుర్తు చేశారు. ఐక్య పోరాటాలు సీఐటీయూ వల్లనే సాధ్యం అవుతున్నాయని ఆయన అన్నారు, మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా ఉందన్నారు, రాబోయే కాలంలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య, జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, శాంత కుమార్, శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, రోషన్, చంద్రశేఖర్, శేషగిరి, సంతోష్ కుమార్ గౌడ్ ,జయరాం, శ్రీనివాస్, సోమన్న, ఏడుకొండలు, శివరాజ్, రాము, రామిరెడ్డి, అర్జున్, రాజశేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వానకాలం సాగుకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

- నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా కఠిన చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సంగారెడ్డి

వానాకాలంలో సాగుకు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. వాన కాలంలో సాగుకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వానికి సూచించారు. జిల్లాలో గతంతో నకిలీ విత్తనాలతో రైతులు తీవ్రంగా నష్టపోయి పంట దిగుబడి రాక అప్పులపాలై ఆత్మ హత్యలు చేసుకొన్నారని గుర్తు చేశారు. కుటుంబ పెద్ద అకాల మరణించడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. రైతులందరికీ పంట సాగు రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. జీలుగు విత్తనాలు సకాలములో అందక ఆందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ లో రైతులు ఇప్పటికే ఆందోళనలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ శాస్త్రీయంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని, అప్పుడే రైతులకు దిగుబడి పెరుగుతుందన్నారు. జిల్లాలో అత్యధికంగా రైతులు దొడ్డు వడ్లని పండిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 500 దొడ్డు వడ్ల కు రాకపోవడంతో రైతులు ఆందోళన గురవుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పెద్ద ఎత్తున ధాన్యం తడిసి ముద్దయిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శివర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్, యాదగిరి పాల్గొన్నాను.

సరళీకరణ ఆర్థిక విధానాలపై సమరశీల పోరాటాలు

- పోరాటాలతోనే హక్కులు సాధించుకోగలుగుతాం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు సుధాకర్



నవతెలంగాణ-చేర్యాల

నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక సరళీకరణ ఆర్థిక విధానాలపై సమరశీలంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు సుధాకర్ పిలుపునిచ్చారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్ లో సరళీకృత ఆర్థిక విధానాలు-కార్మిక రంగంపై ప్రభావం అంశంపై సెమినార్‌ను సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి ఇప్పకాయల శోభ అధ్యక్షతన జరిగింది. సెమినార్‌కు ముఖ్యఅతిథిగా పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూ సీఐటీయూ కార్మిక సంఘం ఏర్పడి నేటికీ 54 సంవత్సరాలు అవుతుందని, 54 సంవత్సరాల కాలంలో కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ నేటి ప్రభుత్వాలు దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ సరళీకరణ పేరుతో ఆర్థికంగా కార్మికులను దోచుకునే పద్ధతిని అవలంబిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నూతన ఆర్థిక విధానాల కారణంగా నూతన యంత్రాలను ప్రవేశపెట్టి కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని, మరోపక్క పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కార్మిక వర్గ వినాశకరమైన, వ్యతిరేకమైన విధానాలపై కార్మికులంతా సంఘటితమై ఐక్య పోరాటాలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని, రాబోయే రోజుల్లో సిఐటియు నిర్వహించే పోరాటాల్లో కార్మిక వర్గం ఏకమై సమరశీలంగా పోరాటాల్లో పాల్గొనాలని తెలిపారు. పోరాటాలతోటే మన హక్కులను సాధించుకోగలుగుతామని పిలుపునిచ్చారు.సెమినార్‌కు ముందు సీఐటీయూ జెండాను పాలడుగు సుధాకర్ ఆవిష్కరించారు. సెమినార్‌లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టి పల్లి సత్తిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి రవీందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి, సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాళ్ల బండి భాస్కర్, మండల కన్వీనర్ రేపాక కుమార్, సీఐటీయూ నాయకులు రాళ్ల బండి నాగరాజు, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు ముస్త్యాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల,పట్టణ కార్యదర్శులు గొర్రె శ్రీనివాస్, బోయిని మల్లేశం, గుండ్ర రవీందర్, ఎర్ర బోస్ అశోక్, దొండకాయల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆందోళన చెందొద్దు

- డీలర్ల వద్ద సాగుకు సరిపడ విత్తనాలు
- నకిలీ విత్తనాలపై గట్టి నిఘా...టాస్క్‌ఫోర్స్ తనిఖీలు
- అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు
- వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల పూర్తి
- విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

విత్తనాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని, జిల్లాలో వివిద పంటల సాగు విస్తీర్ణానికి సరిపడ విత్తనాలు డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతులు అక్కడక్కడ ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల కోడ్ వల్ల ఇతర రాష్ట్రాల నుంచి జీలుగ, జనుము వంటి విత్తనాలు రావడంలో ఆలస్యమైందన్నారు. జిల్లాకు 5881 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు కావాలని ప్రతిపాదనలు పంపగా ఇప్పటికే 3 వేల క్వింటాళ్ల విత్తనాల్ని రైతులకు పంపిణీ చేశామన్నారు. మరో రెండు వేల క్వింటాళ్ల విత్తనాలు రెండు మూడు రోజుల్లో రైతులకు అందుబాటులోకి వస్తాయన్నారు. గతేడాది 5 వేల క్వింటాళ్ల విత్తనాలు జిల్లాకు రాగా ఈ ఏడాది అదనంగా 881 క్వింటాళ్ల విత్తనాలు తెప్పిస్తున్నామన్నారు. 3.60 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగు అయ్యే అవకాశమున్నందున జిల్లాకు 7.20 లక్షల పత్తి ప్యాకెట్ విత్తనాలు అవసరముందన్నారు. ఇప్పటికే 3.76 లక్షల విత్తన ప్యాకెట్లు జిల్లాకు వచ్చాయన్నారు. మరో 3 లక్షల ప్యాకెట్లు రెడు మూడు రోజుల్లో జిల్లాకు రానున్నాయని పేర్కొన్నారు. పత్తి విత్తనాల విషయంలో కల్తీవి విక్రయిస్తే సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం గుర్తించిన విత్తన కంపెనీలకు చెందిన విత్తనాల్ని మాత్రమే కొనుగోలు చేయాలని, లూస్ విత్తనాలు కొని రైతులు నష్టపోవద్దని సూచించారు. జిల్లాలో కల్తీ విత్తనాలను అరికట్టేందుకు గట్టి నిఘా ఉందన్నారు. బయటి రాష్ట్రాల నుంచి కల్తీ విత్తనాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేస్తున్నామన్నారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు జిల్లాలో తనిఖీలుఉ నిర్వహిస్తున్నాయన్నారు. రైతులు సైతం విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో పలు జాగ్రతలు పాటించాలన్నారు. ఎంఆర్‌పీ ధరకు మాత్రమే కొనాలని, రసీదు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. పత్తి రకం, అలాట్ నెంబర్, ప్రభుత్వ ముద్ర వంటివి తప్పని సరిగా సరిచూసుకోవాలన్నారు. అదే విధంగా జిల్లాలో 1.41 లక్షల ఎకరాల్లో వరి సాగు కానుందన్నారు. అందుకు సరిపడ విత్తనాలున్నాయన్నారు. కందులు 70 వేల ఎకరాల్లో మొక్కజొన్న 11250 ఎకరాల్లో మినుములు 4506 ఎకరాల్లో జొన్న, చెరకు, ఆలుగడ్డ, అల్లం, జీలుగ, సోయాబీన్ వంటి పంటలు సాగుకానున్నాయన్నారు. పంటల సాగుకు సరిపడ విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు.

నాలుగు రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల పూర్తి

జిల్లాలో యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్ల మరో నాలుగు రోజుల్లో పూర్తవుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. 211 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ల నిర్వహించామన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోళ్ల పూర్తయ్యిందన్నారు. సివిల్ సప్లయి, డీఆర్‌డీఏ, పీఏసీఎస్‌ల సమన్వయంతో ధాన్యం కొనుగోళ్ల పూర్తి కావస్తున్నాయన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయబడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 227 కోట్ల ధాన్యం డబ్బుల్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధూరి, జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహరావు, డీఆర్ఓ పద్మజారాణి పాల్గొన్నారు.

వ్యవసాయ రంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్.

వ్యవసాయ రంగ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టి పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లరపు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శోభన్ మాట్లాడుతూ.. గోదావరి నీటిని వినియోగించుకునే సామర్థ్యం తెలంగాణ పెంచుకోలేదనీ అన్నారు. మన రాష్ట్రానికి చెందిన 80 శాతం మన వాటాలో కేవలం 40శాతం మాత్రమే వినియోగించుకుంటున్నామన్నారు. ఫ్లడ్ వాటర్ ఆపుకోవాలన్నారు. గోదావరి వాటర్‌ను చెరువు, కుంటలకు కనెక్ట్ చేసుకొని నింపుకోవాలన్నారు. దాంతో మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సిద్దిపేట జిల్లా వర్షాధారంపై ఆధారపడాల్సి వస్తుందన్నారు. భూగర్భ జలాల ఆధారంగా వ్యవసాయం చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లా వర్షపాతం చాలా తక్కువ ఉంటుందన్నారు. నీటిని సరిగా వినియోగం చేస్తే వ్యవసాయం అభివృద్ధి అవుతుందన్నారు. ప్రణాళిక బద్దంగా వర్షపు నీటిని కాపాడుకోవాలన్నారు. దాంతో వ్యవసాయానికి తోడ్పాటు వస్తుందన్నారు. ఉపరితల జలాలు రోజురోజుకు కనుమరుగవుతున్నాయన్నారు. చెరువులు, కుంటలు సరైన స్థాయిలో రక్షించాలన్నారు. పట్టణీకరణ వల్ల చెరువులు, కుంటలు విధ్వంసానికి గురవుతున్నాయన్నారు. మైనర్ ఇరిగేషన్ సోర్స్ ని వినియోగించాలని సూచించారు. అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలన్నారు. ధరణిలో ఉన్న లోపాలను సవరించి అర్హులైన అందరికి పాస్‌పుస్తకాలు ఇవ్వాలన్నారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి, గ్రామ సభలు జరిపి లోపాలను సవరించాలని సూచించారు. 2011 కౌలు చట్టాన్ని అమలు చేయాలన్నారు. సాగుదారులందరికి ప్రభుత్వం ప్రకటించిన రూ.12500 సబ్సిడి ఇవ్వాలనీ, పంటల బీమా పథకాన్ని రూపొందించి, ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి పంటల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాధాన్యత క్రమంలో సాగునీటి పథకాలను పూర్తి చేయాలనీ, సబ్సిడిపై మైక్రోఇరిగేషన్(డ్రిప్, స్పింక్లర్)పథకాలు అమలు చేయాలని, ఐడిసి నిర్వహణలోని లిఫ్ట్ పథకాలను రిపేర్లు చేయాలన్నారు. కల్తీ విత్తనాలను సరఫరా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనాల వలన ఏటా 4,5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయన్నారు. విత్తన చట్టాన్ని రూపొందించాలన్నారు. వ్యవసాయ శాఖ వార్షిక ప్రణాళికలు ప్రకటించాలనీ, ఈ వార్షిక ప్రణాళికలో ప్రాంతాల భూసారాన్నిబట్టి పంటల విధానాన్ని రూపొందించాలన్నారు. రైతు బరోసా పథకం ప్రకారం ఎకరాకు రూ.15,000 చొప్పున రైతుల ఖాతాలో జూన్ నెలలో వేయాలనీ, రాష్ట్ర స్థాయి 'వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక కమీషన్' ఏర్పాటు చేసి అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. రూ.2లక్షల లోపు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని కోరారు. 'స్కేల్ ఆఫ్ ఫైనాన్స్' ప్రకారం రైతులకు రుణాలు ఇవ్వాలనీ, అటవీహక్కుల చట్టం -2006 ప్రకారం అర్హులకు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చల్లారపు తిరుపతి రెడ్డి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి, బద్దిపడగ కృష్ణారెడ్డి, నక్కల యాదవ రెడ్డి, ఏ కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శులు కనకాచారి, మల్లారెడ్డి, భూపతి రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తన పరిశ్రమ సీజ్

- గుట్టు చప్పుడు కాకుండా విత్తనాల తయారీ
- 259 క్వింటాళ్ల విత్తన ధాన్యం బస్తాల నిల్వ
- జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు
- ఇన్చార్జి వ్యవసాయ అధికారిని ఝాన్సీ



నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల పరిధి చందాయపేట చౌరస్తా సమీపంలో గల ఓ పరిశ్రమలో ఎలాంటి అనుమతులు లేకుండా వరి విత్తనాలను ప్రోసెసింగ్ చేయడంతో పాటు ప్యాకింగ్ చేసి నిల్వ చేశారన్న విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు గురువారం ఇంచార్జి వ్యవసాయ అధికారిని ఝాన్సీ వెళ్లి పరిశీలించారు. అందులో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన ప్రోసెసింగ్ యంత్రాలతో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్యాకింగ్ చేసి నిల్వ చేసిన విత్తనాల బస్తాలు ఉన్నాయి. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గోదామును నిర్మించి దొంగ చాటుగా ఓ యజమాని విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసి యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నుంచి విత్తన కేంద్రం ఏర్పాటుకు తీసుకోవలసిన లైసెన్సులు తీసుకోకుండా దర్జాగా విత్తన తయారీ యంత్రాన్ని ఏర్పాటు చేసుకొని విత్తనాలను తయారు చేసి వ్యాపారం కొనసాగిస్తున్నారు. కనీసం గోదాం నిర్మాణాన్ని కూడా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టినట్లు సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలిసింది. దొంగ చాటుగా జరుగుతున్న ఈ వ్యవహారాన్ని స్థానికులు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించడంతో మండల వ్యవసాయ అధికారులు ఝాన్సీ పరిశ్రమ వద్దకు చేరుకొని విత్తన యంత్ర కేంద్రంతో పాటు తయారు చేసిన విత్తనాలను పరిశీలించారు. సుమారు 259 క్వింటాళ్ల ధాన్యం బస్తాలను నిల్వ ఉంచినట్లు ఆమె తెలిపారు. విత్తనాలు తయారుచేసిన ధాన్యం బస్తాలపై ఎలాంటి పేరు లేదని పరిశ్రమలకు అసలే అనుమతులు లేవని ఆమె తెలిపారు. పరిశ్రమను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విత్తన యాక్ట్‌పై కేసు నమోదు చేస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పరిశ్రమపై జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

- మండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు



నవతెలంగాణ-గుమ్మడిదల

నకిలీ విత్తనాలు క్రయవిక్రయాలు నిర్వహిస్తే షాపు యజమానులపై కఠిన చర్యలు తప్పవనిమండల వ్యవసాయ అధికారి డి శ్రీనివాస్ రావు హెచ్చరించారు గురువారం గుమ్మడిదల అనంతారం గ్రామాల రైతులకు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన సూచించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆధీకృత డీలర్ల షాపుల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని చేసిన విత్తనాలకు రసీదును కచ్చితంగా తీసుకోవాలని సూచించారు. తీసుకున్న విత్తన ప్యాకెట్లపై తయారైన తేదీ మరియు కాలం ముగిసిన తేదీని చూసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని తెలిపారు. గ్రామాలలో తక్కువ ధరకు విత్తనాలను అమ్ముతున్నారని వారి వద్ద కొనుగోలు చేసినట్టయితే సరియైన దిగుబడి రాకపోవడంతో రైతులు నష్టపోతారని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులు నష్టపోకుండా ముందస్తు ప్రణాళికబద్ధంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసే విధంగా వ్యవసాయ శాఖ నుండి రైతులకు సలహాలు సూచనలు అందిస్తోందని తెలియజేశారు. ప్రస్తుతం గుమ్మడిదల వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పత్తి విత్తనాలు 2250 ప్యాకెట్ల, వరి 270 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు సమావేశం అనంతరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు కార్యక్రమంలో ఏఈవోలు, అస్మిత, నికిత, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని విత్తనాలమ్మితే చర్యలు : లావణ్య

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఖరీఫ్ సీజన్ లో నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ఏవో లావణ్య రైతులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలో చాల్కి, న్యాల్‌కల్, ఫర్టిలైజర్ దుకాణాల్లో పత్తి సీడ్స్ శాంపిల్ తీసి తనిఖీలు చేశారు. ఫర్టిలైజర్ దుకాణాలు నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన మందులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని లావణ్య హెచ్చరించారు రైతులు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద ఎరువులు మందులు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ అధికారులకు సంప్రదించాలన్నారు. రైతులు సాగుకు వ్యవసాయ అధికారుల సూచనలు జాగ్రత్తలు పాటించాలని సూచనలు ఇచ్చారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లాసులు నిర్వహిస్తున్న ప్రయివేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలి

- పిడిఎస్‌యు

నవతెలంగాణ-సంగారెడ్డి



విద్యను వ్యాపారంగా మారుస్తూ పుస్తకాలు యూనిఫామ్స్ అమ్ముతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా పదవ తరగతి తరగతులు నిర్వహిస్తున్న శ్రీ వైష్ణవి యాజమాన్యంపై చర్య తీసుకోవాలని గురువారం స్కూల్ ముందు పిడిఎస్ యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ మాట్లాడుతూ అడ్మిషన్ల పేర్లతో యూనిఫామ్ పేర్లతో నానా రకాల విధంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు వెంటనే అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సిద్దేశ్వర్, బన్నీ భాను, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కార్యకర్తల కుటుంబాలను

- పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-కల్హేర్



కల్హేర్ మండలంలోని రాపర్తి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మయ్య కుమారుడు అనారోగ్యంతో బుధవారం ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గురువారం వారి ఇంటికి వెళ్లి తండ్రి లక్ష్మయ్యను కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం సిర్గాపూర్ మండలంలోని కడ్పల్ లక్ష్మణ్ నాయక్ తండాకు వెళ్లారు. లక్ష్మణ్ నాయక్ భార్య ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులు పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సాయిబాబా, కృష్ణమూర్తి, సాయిలు, గంగ గౌడ్, ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచులు రాజు, పుండలిక్, ఉప సర్పంచ్ సామ్సంగ్, నాయకులు హనుమంత్ రెడ్డి, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాళ్లకత్వలో అక్రమంగా మట్టి తరలింపు



నవతెలంగాణ -జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో అక్రమంగా మట్టి తరలింపు వ్యవహారం గుట్టు చప్పుడు కాకుండా అక్రమార్కులు కొందరు యధేచ్ఛగా కొనసాగిస్తున్నారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాళ్లకత్వలో అక్రమంగా మట్టి తరలింపు వ్యవహారం రోజుల తరబడిగా కొనసాగుతోందని సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ సహజ వనరులను అక్రమంగా కొల్లగొడుతున్న అక్రమార్కులపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

లక్ష రూపాయల ఎల్‌ఓసి అందచేత

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ - పటాన్ చెరు

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీకి చెందిన తనుజ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన లక్ష రూపాయల ఎల్‌ఓసి నీ తనూజ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎండి షాకీర్ అలీ కూతురు వివాహానికి హాజరైన స్పీకర్ ప్రసాద్

నవతెలంగాణ-కోహిర్



మండల పరిధిలోని ఎస్ఎస్సి ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన ఎండి షాకిర్ అలీ కూతురు వివాహానాకి స్పీకర్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోహిర్ కాంగ్రెస్ నాయకులు శంసురల్లి వైస్ ఎంపీపీ శాకీరాహలి, వైసీపీ ఎంపీపీ షౌకత్ అలి, అబ్దుల్ వహీద్. హసున్, జవేద్, జలీల్, ఆమెదు ముజాఫర్ పాల్గొన్నారు

జహీరాబాద్ లో బిజెపి విజయం తథ్యం

- ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్



నవతెలంగాణ-కల్హేర్,

జహీరాబాద్ పార్లమెంట్ లో బీజేపీ తరఫున పోటీలో ఉన్న తాను భారీ మెజారిటీతో విజయం సాధించనున్నట్లు బీజేపీ అభ్యర్థి బీబీపాటిల్ ధీమా వ్యక్తం చేశారు. ఆయన గురువారం కల్హేర్ మండలంలోని మాసన్ పల్లి కూడలిలో గల వెంకటాద్రి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ వారీగా ఎన్నికలు జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తమ విజయం కోసం కృషి చేసిన నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి మహారెడ్డి విజయపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సంఘప్పకు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారీ పెద్దోల గంగారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రవి కుమార్ గౌడ్, కో కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు విజయపాల్ రెడ్డి, యెండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, అసెంబ్లీ కన్వీనర్ రజినీకాంత్, మండల అధ్యక్షులు యెన్నం అనిల్ రెడ్డి, పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నేడు జిన్నారం మండల సభ

నవతెలంగాణ -జిన్నారం: జిన్నారం మండలం సర్వసభ్య సాధారణ సమావేశం ఈనెల 31 శుక్రవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మ గౌని రవీందర్ గౌడ్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

- శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగా రెడ్డి
- శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం








నవతెలంగాణ-పటాన్ చెరు

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధంకావాలని శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండురంగా రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ పరిశ్రమలో మంగళవారం శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాల భారత కార్మిక వర్గాన్ని ఐక్యంచేయడమే లక్ష్యంగా సిఐటియు ఏర్పడిందన్నారు. ఏర్పడిన నాటినుండి అనేక ఐక్యఉద్యమాలు నిర్మించడంలో కీలకపాత్ర నిర్వహించిందని, తద్వారా పాలకుల కార్మికవ్యతిరేక విధానాలపట్ల కార్మికవర్గాన్ని చైతన్యపరచడంలో ముఖ్యభూమిక పోషించందన్నారు. రాబోయేకాలంలో ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై మరింత శక్తివంతమైన పోరాటాలకు సిద్ధంకావాలని కార్మికవర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు ఎమ్. మనోహర్, ఎ. వీరారావు, వి. సదాశివరెడ్డి, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో సిఐటియు 54వ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని మహేంద్ర పరిశ్రమల వద్ద సిఐటియు జెండాను ఎగరవేసి ర్యాలీ నిర్వహించారు. వివిధ పరిశ్రమల్లోని కార్యకర్తలు ఎర్ర దుస్తులను ధరించి జెండాలు పట్టుకొని నినాదాలు చేశారు. కార్మికుల ఐక్యత చాటుతూ సమస్యల పరిష్కారానికి ఏకైక ఆయుధం సిఐటియు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర అండ్ మహేంద్ర పరిశ్రమ వద్ద మహిపాల్, మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటి కార్యాలయం వద్ద వివిధ సంఘాల నాయకులు జెండాలు ఎగరవేసి ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో ఆయా పరిశ్రమల అధ్యక్ష కార్యదర్శులు నరసయ్య, మహిపాల్ ,కనకారెడ్డి, వీరయ్య గౌడ్, రాజు, నరసింహులు, రాములు ,చంద్రశేఖర్ ,యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కార్మికుల హక్కుల సాధన, చట్టాల పరిరక్షణకు దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ కార్మికుల కోసం నిరంతరం పోరాడుతున్న సీఐటీయూ ఆవిర్భావం స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని కార్మిక ఉద్యమాల నిర్మిస్తామని సీఐటీయూ జిల్లా నాయకులు నల్లవల్లి రమేష్ డివిజన్ నాయకులు సతీష్ అన్నారు. సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ యూనియన్ అధ్యక్షురాలు చంద్రకళ, ఆటో యూనియన్ అడ్డా వద్ద ఆటో యూనియన్ అధ్యక్షులు మాణిక్యం జెండావిష్కరణలు కావించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా నాయకులు నల్లవల్లి రమేష్, డివిజన్ నాయకులు సతీష్‌లు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలుస్తూ పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మిక చట్టాలను పూర్తిగా నడ్డి విరిసివేస్తుందని అన్నారు. భారత కార్మికోద్యమమంలో సీఐటీయూ ఆవిర్భావం ఒక మైలురాయి అని అన్నారు. సిఐటియూ ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ, చారిత్రాత్మక విజయాలు సాధించిందన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్, ఆటో యూనియన్ రంగాల సీఐటీయూ నాయకులు మాణిక్యం, నర్సింలు, విఠలావు, చిరంజీవి, సిద్ధప్ప, శేఖర్, శివ బాబుబాయ్, సంతోష్, జైపాల్, కుమార్,రాజు, సందీప్ సంజీవ్, శకుంతల, లక్ష్మి, రాజు, కళావతి, ఉన్నారు.

నవతెలంగాణ-గుమ్మడిదల

కార్మికుల సమస్యలు సిఐటియు సంఘంతోనే పరిష్కారం సాధ్యమని సంఘం ఉపాధ్యక్షుడు శ్రీధర్ రావు, కార్యదర్శి నరసింహ గౌడ్ అన్నారు గురువారం సిఐటియు సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని గుమ్మడిదల మండలం బొంతపల్లి పారిశ్రామికవాడలోని న్యూ ల్యాండ్ పరిశ్రమ వద్ద జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ సిఐటియు సంఘంతోనే సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. సంఘం ఏర్పాటు కోసం ఎందరో అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ఎల్లప్పుడు పాటు పడతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి కార్మిక చట్టాలను కాపాడుకునే సత్తా కేవలం సిఐటియుతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్ దేవేందర్, కమిటీ మెంబర్స్ డి హుస్సేన్, ఎన్ వీరేశం, బి గోపాల్ రెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పలు పారిశ్రామిక వాడల్లో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిఐటియు శ్రేణులు శ్రామిక వర్గాలు ఘనంగా జరుపుకున్నాయి. ఈ మేరకు జిన్నారం మండలం కాజీపల్లి పారిశ్రామిక వాడలో గల టిబిడిసి పరిశ్రమ వద్ద సిఐటియు జెండాను సిఐటియు శ్రేణులు ఎగరవేసి ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. జిన్నారం మండలంలోని వివిధ పారిశ్రామిక వాడలతోపాటు ఆయా ప్రాంతాల్లో సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం సిఐటియు శ్రామిక వర్గం ప్రతినిధులు పలువురు కార్మిక నేతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ -పుల్కల్

సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా చౌటకూర్ మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో ఉన్న సిబిఎల్ పరిశ్రమ ఆవరణ ముందు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు పెద్ద మొత్తంలో హాజరై సిఐటియు జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుల పక్షాన అలుపెరుగని పోరాటం చేసే సంఘం కేవలం సిఐటియు నేనని అన్నారు ఏ పరిశ్రమలో చూసినా సిఐటియుకు ఉన్న ఆదరణ వేరే సంఘాలకు లేదన్నారు రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి కంపెనీలలో సిఐటియు జెండా రెపరెపలాడడం ఖాయమన్నారు సిఐటియు ముందు ఎన్ని కార్మిక సంఘాలు వచ్చిన ఇప్పటికీ ఏ ఒక్క కార్మికునికి న్యాయం చేసిన పాపాన పోలేదన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాగా రెడ్డి జనరల్ సెక్రటరీ ప్రసన్న రావు యూనియన్ నాయకులు నాగభూషణం సత్యనారాయణ శ్రీనివాస్ విట్టల్ లక్ష్మారెడ్డి సురేష్ సురేష్ మహిపాల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు..

జూన్ 9న గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి

జూన్ 9న గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా చాలా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయో మెట్రిక్ పద్ధతిన పరిక్ష నిర్వహిస్తున్నరని అన్నారు. మొత్తం సెంటర్లు 16 సెంటర్లలో, 9672 మంది గ్రూప్-1 పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, మాల్ ప్రాక్టీస్ నిరోధానికి మొబైల్ టీములు ఏర్పాటుచేస్తున్నామన్నారు . పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఓఎంఆర్ షీట్స్ కలెక్ట్ చేసేటప్పుడు 100 శాతం బయోమెట్రిక్ హాజరుతో సరిపోవాలని సూచించారు . ప్రతి పరీక్ష హాలులో 360 డిగ్రీల వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్స్, త్రాగునీరు, ఫాన్స్, లైట్స్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఎగ్జామ్ క్యాంపస్ లోకి చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప ఎవరికి సెల్ ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించవద్దని తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. ప్రతి సెంటర్‌లో ఉదయం 10 గంటలకు గేట్లు బంద్ చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా అభ్యర్థులకు ప్రత్యేకంగా తనిఖీ చేయడానికి మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతి రూంలో 24మంది అభ్యర్థులు సీటింగ్ ఏర్పాటు



చేయాలని , ఒక్కొక్క అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు . పరీక్షకు హాజరయ్యే వికలాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో పరీక్షా రాయడానికి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డి ఆర్ ఓ పద్మజారాణి, రీజినల్ కోఆర్డినేటర్లు డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

- ప్రజలందరూ భాగస్వాములు కావాలి
- ప్రధాన కూడళ్ళలో చెత్త వేస్తే రూ 5వేలు జరిమానా
- నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న జిహెచ్ఎంసి



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్‌చెరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని అందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ మహానగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి జిహెచ్ఎంసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోందని పటాన్ చెరు సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లలోనీ ప్రధాన కూడళ్లలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా చెత్తను వేసే 58 పాయింట్లను గుర్తించామన్నారు. గత 20 రోజుల క్రితం ప్రారంభమైన ఈ స్పెషల్ డ్రైవ్ లో ఇప్పటికే 20 చెత్త పాయింట్లలో చెత్తను వేయడాన్ని అరికట్టామన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ ముగిసే లోపు మిగతా చెత్త పాయింట్లలో సైతం పూర్తిగా నిర్మూలిస్తామని తెలిపారు. ప్రజలను చైతన్య పరచడానికి చెత్త తరచుగా వేసే పాయింట్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామన్నారు. జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా చెత్తను వేసే సమయంలో గుర్తించి రూ.5 వేల జరిమానాలు విధిస్తామన్నారు. ఇప్పటికే పటాన్‌చెరు సర్కిల్ లోని డివిజన్లలో అక్రమంగా చెత్తను వేసిన వారిపై జరిమానాలు సైతం విధించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు మారకపోతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సురేష్ హెచ్చరిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్ల ప్రజలందరూ విధిగా తమ చెత్తను, చెత్త సేకరించే వాహనాలకు అందించాలని సూచించారు. లేనిపక్షంలో జిహెచ్ఎంసి తీసుకునే చట్టపరమైన చర్యలకు గురికాక తప్పదన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది, స్వయం సహాయక గ్రూపులకు సంబంధించిన ఆర్పీలు సంయుక్తంగా పట్టణంలోని ఇంటింటికి తిరిగి చెత్తను పారవేసే విధి విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దాంతోపాటు పటాన్‌చెరు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో జిహెచ్ఎంసి అధికారులు గుర్తించిన చెత్త పాయింట్లు వద్ద ప్రజలు చెత్తను వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దాంతోపాటు ప్రతి పాయింట్ వద్ద ముగ్గులు సైతం వేస్తున్నారు. పట్టణంలోని రుక్మిణి థియేటర్, నాల మసీద్, పోస్ట్ ఆఫీస్ రోడ్డులో గల పాయింటుతో పాటు అన్ని చెత్త పాయింట్ల వద్ద ప్రజలు ఎవరు అక్రమంగా చెత్త వెయ్యకుండా స్వయం సహాయక బృందాల ఆర్పీలు, గ్రేటర్ సానిటే షన్ సిబ్బంది చాలా సీరియస్ గా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది సురేష్, బాల్ రాజ్, ఆర్పీలు టప్ప సురేఖ, అనిత, మాలతి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY

OS.No.210 of 2022

Between:
Abbugari Vishnu Vardhan Goud S/o.Late Satya Goud
... Plaintiff
And
1. Abbugari Ashok Goud S/o.Late Rama Goud & others
... Defendants

To
8. G.Lakshman Chowdary S/o.Hari Rao, Occ:Business, R/0.5-87, S.R. Nagar, Hyderabad, T.S.
***

The plaintiff has filed the above suit for Enforcement of Agreement of Sale dt.7-11-1995 and 19-02-2022 with consequential relief of cancellation of Registered Sale deed document No. 1072/1998, dt.31-03-1998 in respect of suit schedule A & B property situated at Rudraram Village, Patancheru Mandal of Sangareddy District under Specific Relief Act against you and other defendants.

Please take notice that the above case is posted for your appearance on 14-06-2024 at 10.30 a.m. either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K.RAJASHEKAR REDDY
Advocates/Sangareddy

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT & SESSIONS JUDGE AT SANGAREDDY

IA.No.1138 of 2022
In
OS.No.210 of 2022

Between:
Abbugari Vishnu Vardhan Goud S/o. Late Satya Goud
... Petitioner/Plaintiff
And
1. Abbugari Ashok Goud S/o. Late Rama Goud & others
...Respondents/Defendants

To
8. G.Lakshman Chowdary S/o.Hari Rao, Occ: Business, R/O.5-87, S.R.Nagar, Hyderabad, T.S.
***

The petitioner/plaintiff has filed the above suit for Enforcement of Agreement of Sale dt.7-11-1995 and 19-02-2022 with consequential relief of cancellation of Registered Sale deed document No.1072/1998, dt.31-03-1998 in respect of petition schedule A & B property situated at Rudraram Village, Patancheru Mandal of Sangareddy District under Specific Relief Act and also filed the above I.A. for grant of Ad-Interim Injunction restraining the above named person from interfering into the peaceful possession of petition schedule A & B property.

Please take notice that the above case is posted for your appearance on 14-06-2024 at 10.30 a.m. either personally or through counsel, if you fails to attend before the Hon'ble Court, the matter will be heard and decided against you by setting you ex-parte.

//BY ORDER OF COURT//
JOSHI NARAYAN RAO
K.RAJASHEKAR REDDY
Advocates/Sangareddy

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT SANGAREDDY

E.A.NO 4 OF 2024
in
C.C.NO 17 OF 2023

Between:
B Yadagiri S/o Late B.Anthappa, Aged 56 years, Occupation: Business, R/o H.No.6-39/2, Road No.3, Bhavanipuram, Mandel: Ameenpur, District: Sangareddy
Petitioner/Complainant
And
1. M/s Kanakadurga Chit Funds Private Limited, Represented by its Branch Manager/Person-in-Charge, Branch Office: Coral Complex, 2 Floor, Beside Jeans Corner, Main Road, Ramavaguda, Sangareddy - 502 001.
2. M/s Kanakadurga Chit Funds Private Limited, Represented through its Chairman/Managing Director, Registered Office: 5-11-503 & 504, First Floor, Kanakatatla Gateway, KUC X Road, Hanamkonda - 506 009, District: Warangal.
Respondent/opposite parties.

To.
1. M/s Kanakadurga Chit Funds Private Limited, Represented by its Branch Manager/Person-in-Charge, Branch Office: Coral Complex,
2 Floor, Beside Jeans Corner, Main Road, Ramavaguda, Sangareddy - 502 001.

WHEREAS the complainants filed the above complaintsagainst you and the same were allowed on 10-06-2023. In pursuance of the same, the complainants have field the above E.As. The same are posted to 10-6-2024 for your appearance, you are hereby required to as appear on that day at 10.30 a.m. Either in person or through pleader, failing which the matter will be decided as per law.

(By Order of the Court)
Boieni Yadagiri

BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION, AT MEDAK, SANGAREDDY

E.A.NO 5 OF 2024
in
C.C.NO 18 OF 2023

Between:
B Mounika D/o B.Yadagiri, Aged 27 years, Occupation: Private Service, R/o H.No.6-39/2, Road No.3, Bhavanipuram, Mandel: Ameenpur, District: Sangareddy Cell No.9866423653.
Petitioner/Complainant
And
1. M/s Kanakadurga Chit Funds Private Limited, Represented by its Branch Manager/Person-in-Charge, Branch Office: Coral Complex,
2 Floor, Beside Jeans Corner, Main Road, Ramavaguda, Sangareddy - 502 001.
2. M/s Kanakadurga Chit Funds Private Limited, Represented through its Chairman/Managing Director, Registered Office: 5-11-503 & 504, First Floor, Kanakatatla Gateway, KUC X Road, Hanamkonda - 506 009, District: Warangal.
Respondent/opposite parties.

To.
1. M/s Kanakadurga Chit Funds Private Limited, Represented by its Branch Manager/Person-in-Charge, Branch Office: Coral Complex,
2 Floor, Beside Jeans Corner, Main Road, Ramavaguda, Sangareddy - 502 001.

WHEREAS the complainants filed the above complaintsagainst you and the same were allowed on 10-06-2023. In pursuance of the same, the complainants have field the above E.As. The same are posted to 10-6-2024 for your appearance, you are hereby required to as appear on that day at 10.30 a.m. Either in person or through pleader, failing which the matter will be decided as per law.

(By Order of the Court)
B Mounika

నవతెలంగాణ
నమ్మిక తెలుగు దినపత్రిక
3
మెదక్
శుక్రవారం | 31 మే 2024 | www.navatelangana.com

నీటి ఎద్దడి తీర్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నందున బోరు వేశారు. కానీ మోటర్ లేకుండే. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును సింగిల్ ఫేస్ మోటారు కావాలని కోరడంతో అడగ్గానే వెంటనే స్పందించి అందించడంతో బోర్‌లో నుంచి నీరు పుష్కలంగా రావడంతో సెంట్రల్ బ్యాంకు ముందర చుట్టుముట్టు గల్లీ వాసులకు నీటి ఎద్దడి తీరింది. నీటి సమస్యల లేకుండా చేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మాసూద్ అలీ, బొజ్జ భాస్కర్ గౌడ్, వాటర్ మెన్ గరిగే వెంకటి, చాకలి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్త లక్ష్మాపూర్‌లో ఘనంగా బండ్ల ఊరేగింపు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



మాణిక్ ప్రభు జాతర ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని మక్త లక్ష్మాపూర్‌లో గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. రైతులు తమ ఎద్దుల బండ్లలను అందంగా అలంకరించి మామిడి కొమ్మలు వేపకొమ్మలు తదితర సామాగ్రితో అలంకరించి దేవాలయం చుట్టూ ప్రదర్శనలు నిర్వహించారు. ఉదయం నుంచి మాణిక్ ప్రభు స్వామి ఆలయంలో భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పని బారెడు.. జీతం మూరెడు

- ఆరు నెలలుగా జీతాలు లేవు
- ప్రభుత్వ కార్యాలయంలో అదనపు భారం

నవతెలంగాణ-కౌడిపల్లి

జిల్లా స్థాయి అధికారుల నుంచి మండల స్థాయి అధికారుల వరకు గ్రామపంచాయతీ కార్మికులతో పనులు చేయించుకోవడం తప్ప వారికి జీతాలు ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలమైపోతున్నారు. గత పది సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గ్రామపంచాయతీ ఒక ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్‌తో పాటు పల్లె ప్రగతి ద్వారా గ్రామాల్లో చెత్త చెదారం లేకుండా వాళ్ళ ఇంటికన్నా ఊరునే శుభ్రంగా ఉంచడంలో గ్రామపంచాయతీ కార్మికులు ఉదయం 6 గంటల నుంచి 12 గంటల వరకు మూడు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రోజువారిగా పనులు చేస్తున్నారు. ఎంత కష్టం చేసినా పని బారెడు





జీతం మూరెడు అనే విధంగా కార్మికులు గత ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారు. కౌడిపల్లి మండలంలో దాదాపు 29 గ్రామపంచాయతీ ఉండగా 125 మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. మండలంలో 50 వేలకు పైగా జనాభా ఉన్నారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీలో నాలుగు నుంచి ఆరు మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. కౌడిపల్లి గ్రామంలో 14 మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తుండగా ఉదయం నుంచే ఇంటింటా చెత్త సేకరించడం హైవే మీద ఉన్న షాపులు హెూటళ్లలో ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరిస్తున్నారు. దానిని డంపింగ్ యార్డ్‌కి తీసుకెళ్లి తడి చెత్త పొడి చెత్తగా వేరు చేస్తున్నారు. మధ్యాహ్నం ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా 765 డి హైవే రోడ్డు ప్రక్కన నాటిన చెట్లకు నీరు పోస్తున్నారు. గ్రామంలో గత పది రోజులుగా 765 డి హైవేపై ఏర్పాటు చేసిన హైమెర్ లైట్లు రిపేరు కూడా గ్రామపంచాయతీ కార్మికులే చూస్తుంటారు. కౌడిపల్లి గ్రామంలో 4500 మంది జనాభా ఉండగా వాటిలో ఇటీవల ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయంలో కూడా గ్రామపంచాయతీ కార్మికులే శుభ్రంగా ఉంచాలని చెప్పడంతో అధికంగా పని భారం పెరిగింది. తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో, వ్యవసాయ కార్యాలయం, ఉపాధి హామీ కార్యాలయం, బాలిక, బాలుర పాఠశాలలో పాటు 18 ప్రభుత్వ గురుకులాలు కళాశాలలో పనిచేయడంతో అధికంగా పని భారం పడుతుంది. కేవలం కౌడిపల్లిలో చెత్త సేకరించడం నాలుగు నుంచి ఆరు కిలోమీటర్ల వరకు అవుతుంది. పని భారం పెరిగిన జీతం మాత్రం పెరగడం లేదని గ్రామపంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం జీతం రూ. 8500 నుంచి 9500 వరకు ఇస్తున్నారని ప్రభుత్వాధికారులు తెలిపారు.

అదనపు పని భారం తగ్గించాలి

కుక్కునూరు లింగం, గ్రామపంచాయతీ కార్మికుడు



గ్రామంలో కాకుండా వివిధ పాఠశాల ప్రభుత్వ కార్యాలయాల్లో పని భారం తగ్గించాలని గ్రామపంచాయతీ కార్మికులు కుకునూరు లింగం తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు పనులు చేస్తున్న సకాలంలో జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు.

రూ.18 వేల వేతనం ఇవ్వాలి

బాగయ్య, గ్రామపంచాయతీ కార్మికుడు



గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులు బాగయ్య తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అణచివేసి తమ శ్రమదోపిడిని దోచుకుంటుందని ఆయన తెలిపారు.

20 సంవత్సరాలు చేస్తున్న జీతం పెరగడం లేదు

కారోబార్ ఎల్లం



ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ రాతలు మారడం లేదని కారోబార్ బుజరంపేట ఎల్లం తెలిపారు. ఎన్నికలకు ముందు నాయకులు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మనెంట్ చేస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చిన నాయకులు ఎన్నికల తర్వాత వాటిని మరిచిపోతున్నారని ఆయన అన్నారు. గత 20 సంవత్సరాలుగా కారోబార్ పనిచేస్తున్నానని ఈ చాలీచాలని జీతంతో కుటుంబం గడపడం చాలా కష్టంగా మారిందని ఆయన అన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా తమకు చట్టప్రకారం వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

- మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు.



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వీరోజిపల్లి జూకల్ తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో అలసత్వం వహించరాదని అధికారులకు సూచించారు. పెద్దశంకరపేట మండలంలో వడ్లు తరలించడంలో తహశీల్దార్ గ్రేసీ బాయ్ పిఎసిఎస్ సీఈవో రవీందర్, అధికారులపై జేసీ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ చివరి దశలో ఉందని ధాన్యం రైస్ మిల్లులకు తరలించడంలో సిబ్బంది అలసత్వం చేయొద్దని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రికార్డులలో నమోదు చేసి ఆన్లైన్ చేయాలని పేర్కొన్నారు. కేంద్రాల నుంచి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లకు తరలించాలని అన్ లోడింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి లారీలను తిరిగి ధాన్యం కేంద్రాల వద్దకు పంపించాలని సిబ్బందికి సూచించారు. నాలుగు రోజులో పూర్తి ధాన్యాన్ని రైస్ మిల్లులకు చేరవేయాలన్నారు. మ్యాచర్ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకడదాన్నారు. ధాన్యం సేకరణలో త్వరగా ఎగుమతులు చేసి అలసత్వం వహించకుండా రైతులకు న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట తహశీల్దార్ గ్రేసీ బాయ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న బొల్లికుంట భూములు

- కబ్జాదారుల నుంచి విడిపించాలని తహశీల్దార్ వినతి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామ శివారులో గల బొల్లికుంట భూములను కబ్జాదారుల నుంచి విడిపించాలని మండల తహశీల్దార్ సురేష్ కుమార్‌కు గ్రామస్తులు కొందరు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 465లో గల 23.07 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు భూములను కబ్జా చేశారని, ప్రస్తుతం 10 ఎకరాలు కూడా లేదని వారన్నారు. రెవెన్యూ అధికారులు వెంటనే భూకబ్జాదారుల నుంచి భూములను విడిపించాలని, లేనియెడల పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాజు, కరుణాకర్ రెడ్డి, సూర్య, సూర రాములు, దుర్గ, నాగరాజు, మాన్సింగ్, భాస్కర్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరిగిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి నెల 30వ తేదిన పౌర హక్కుల దినోత్సవం జరపడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క నెల ఒక్కో గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దళితులను ఎవరైనా కులం పేరుతో దూషించిన యెడల హెూటల్లలో రెండు గ్లాసుల పద్ధతి పాటించిన యెడల, కుల బహిష్కరణలు, గ్రామ బహిష్కరణలు లాంటివి జరిగినా నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. దళితులకు అన్యాయం జరిగినయెడల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని లేదా మండల మేజిస్ట్రేట్ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, గ్రామ కార్యదర్శి నర్సింలు, కొమ్మాట స్వామి, నాగులు, ఎల్లవ్వ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం

- యూనియన్ నాయకులు తిరుపతి

నవతెలంగాణ-మనోహరాబాద్

కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సీఐటీయూను ఆదరించాలని సీఐటీయూ నాయకులు తిరుపతి కోరారు. 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మనోహరాబాద్ మండలంలోని రామయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఇండస్ మెడికేర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాన్ని యూనియన్ నాయకులు తిరుపతి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ కార్మికుల ఐక్యత పోరాటం దిశగా 1970 మే 30న కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ ఆవిర్భవించిందన్నారు. ప్రపంచ కార్మికులను ఐక్యం చేస్తూ కార్మిక వర్గాన్ని కాపాడుతూ కార్మిక వర్గం హక్కులు కాపాడడంలో సిఐటియు ముందు నిలిచి పనిచేస్తుందని తెలిపారు. అన్ని రకాల దోపిడీల నుంచి సమాజం విముక్తి చేయడం కోసం కార్మిక వర్గం రాజ్యాధికారాన్ని స్థాపించడం ద్వారానే కార్మిక వర్గంపై జరుగుతున్న దోపిడీని అంతం చేయవచ్చని సీఐటీయూ విశ్వసిస్తుందన్నారు. 1990లో తీసుకు వచ్చిన నయా ఉదార విధానాల వలన పెట్టుబడిదారీ విధానం ద్వారా కార్మిక ప్రయోజనాలు దెబ్బతీయడం యాజమాన్యాలకు లాభాలు పెంచి పోషించడం జరుగుతుందని తెలిపారు. మనదేశంలో మోడీ ప్రభుత్వ విధానాలు కార్మికులు రైతులు ఇతర శ్రామికుల వర్గానికే కాదు దేశానికి కూడా నిరుద్యోగం యువతలో తీవ్ర స్థాయిలో చేరుకుందని, శాశ్వత ఉద్యోగాలు బాగా తగ్గిపోయాయన్నారు. ఎలాంటి ఉద్యోగ భద్రత సామాజిక బాధ్యత కార్మిక హక్కులు లేకుండా పోయాయన్నారు. ప్రస్తుతం



ఉన్న 29 కేంద్ర కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం ద్వారా మోడీ ప్రభుత్వం కార్మిక ప్రాథమిక హక్కులను కాలరాయడం సామాజిక ఉద్యోగ భద్రత లేకుండా చేయడమేనన్నారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టడానికి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి ఆమోదం చేసింది. ఈ విధానం వలన కార్మిక వర్గం తీవ్ర నష్టదాయకంలోకి వెళ్లే పరిస్థితి ఉందన్నారు. కార్మిక చట్టాలను మొత్తం రద్దు చేసిందన్నారు. అందుకే కార్మిక వర్గం అంతా తన తక్షణ కర్తవ్యాలైన పర్మినెంటు, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యూటీ, ఉద్యోగ భద్రత కొరకు నిరంతరం పోరాటాల ద్వారానే కార్మికుల హక్కులు సాధ్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో బాలాజీ, ఏ శ్రీనివాస్, సుధాకర్, ఎల్ శ్రీనివాస్, ఉపేందర్, గిరి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని తోటపల్లి గ్రామ శివారులో మోయతుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకను మూడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. దీనిపై పోలీసులు నిఘా పెంచి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను గురువారం పట్టుకున్నారు. చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించామని ఎస్ఐ క్రిష్ణా రెడ్డి తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవ తెలంగాణ-కొండపాక



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రం లో చోటు చేసుకుంది. కుకునూర్‌పల్లి ఎస్ఐ పి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం కొండపాక మండల కేంద్రానికి చెందిన పోతుగంటి నర్సింలు (40) టైల్స్ వర్క్ గుత్తకు పట్టుకోని పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ అప్పులు చేశాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాక రోజు మదన పడే వాడు అదే క్రమంలో బుధవారం కుటుంబ సభ్యులు బంధువుల ఇంట్లో శుభకార్యం కోసం కుటుంబం సభ్యులు వెళ్లి తిరిగి గురువారం తిరిగి ఇంటికి వచ్చి చూడగా లోపలి నుంచి గడియ పెట్టిఉండడంతో బలవంతంగా తలుపులు తెరిచి చూసే సరికి జీవితంపై విరక్తితో పోతుగంటి నర్సింలు చున్నితో ఉరివేసుకోని మృతి చెందాడు. మృతునికి భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

- మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొ. రాధా కిషన్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాల్లో మరమ్మతులు చేపట్టినట్లు మెదక్ జిల్లా విద్యాధికారి ప్రొ రాధా కిషన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని శాలిపేట్, గాజిరెడ్డిపల్లి, గాజిరెడ్డిపల్లి తండా, రాజపేట్ గ్రామాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయన్నారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందే పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఏఈలను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీలకంఠం, ఏఈ రవి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు నమ్మితే కఠిన చర్యలు

- మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి ఎస్సై ఆనంద్ గౌడ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి, హవేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్ గౌడ్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని కిసాన్ అగ్రిమార్ట్ దుకాణంలో విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ షాప్‌లో విత్తనాలు, మందులు కొనుగోలు చేస్తే రశీదు తీసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఫర్టిలైజర్ షాప్‌లో ఉన్న సరుకులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ యజమాని వికాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వారం రోజులలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-కౌడిపల్లి

వారం రోజులలో అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తునికి ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 562 అమ్మ ఆదర్శ పాఠశాల పనులు కొనసాగుతున్నాయన్నారు. తునికి ఉన్నత పాఠశాలలో పనులు బాగున్నాయని కాంట్రాక్టర్ చల్ల కుమార్‌ను అభినందించారు. దీనిలో భాగంగా బడిబాట కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శులు మండల కమిటీ, విలేజ్ కమిటీలుగా ఏర్పడి ఇంటింటికి తిరిగి పని చేస్తూ బడిబయటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తారని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలకు ఉన్న వ్యత్యాసాన్ని పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా పనిచేస్తారన్నారు. ఈ పనులు పాఠశాలలు ప్రారంభమయ్యే వరకు జూన్ 10 వరకు పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో బెంచీలు, డ్రింకింగ్ వాటర్, పెయింటింగ్‌తో పాటు అన్ని సౌకర్యాలు ఉన్న పాఠశాలగా ఆహ్లాదకరంగా మారుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి టీచర్లు ఉండడంతో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులే పదవ తరగతిలో మెరిట్ సాధిస్తున్న ఘనత ఉందన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

గురువారం కౌడిపల్లి మండలం వెలమకన్నలోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయగా మిగిలిన పదివేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఐదు రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. తీసుకున్న ధాన్యంకు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు. రైతులు అధైర్య పడవద్దని వర్షాలు కురవడం లేదు కాబట్టి మరో ఐదు రోజుల్లో పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. క్వాలిటీతో కూడిన ధాన్యాన్ని ఇతర జిల్లాలకు అందజేస్తున్నామన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రంలో లేబర్ కొరత ఉందా లారీలు వస్తున్నాయా తేమశాతం సరిగా ఉంటేనే తూకం వేయాలని సూచించారు. నిదానంగా సంబంధిత రైతుసేవ కేంద్రాల్లో రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. రోజువారీగా విత్తనాలు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రతి రైతుకు ఎంత అవసరమో అంతే విత్తనాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కౌడిపల్లి మండలం



నాగసాన్పల్లి డిసిఎంఎస్ ఫర్టిలైజర్ షాపును కలెక్టర్ తనిఖీ కౌడిపల్లి మండలానికి 200 క్వింటాళ్ల జీలుగ, 150 క్వింటాల పెద్ద జనము, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రానికి 60 క్వింటాళ్ల జీలుగా, 30 క్వింటాళ్ల పెద్ద జనము విత్తనాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆంజనేయులు, మండల విద్యాధికారి బుచ్చ నాయక్, ఆర్ఐ శ్రీహరి, ఏడీఏ పుణ్యవతి, ఏవో స్వప్న జాదవ్, ఎంఐఎస్ ఆంజనేయులు, నరేష్, కాంట్రాక్టర్ చెల్లా కుమార్, లక్ష్మణ్ తదితరులున్నారు.

జీలుగను సాగు చేసి భూసారాన్ని కాపాడాలి

- మండల వ్యవసాయ అధికారి రాజేష్.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

జీలుగను సాగు చేసి భూసారాన్ని కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారులు రాజేష్. స్వాతిలు అన్నారు. గురువారం ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు జీలుగా విత్తనాలు సబ్సిడీ అందజేశారు. అనంతరం రైతులతో మాట్లాడారు. పచ్చి రొట్టె ఎరువులైన జీలుగ వాడడం వల్ల, పై పాటుగా వేసే మందుల వాడకాన్ని తగ్గించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి రాజేష్ అన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు పట్టాపాస్‌బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. 30 కేజీల జీలుగా బస్తా రూ.1116/-





కట్టి రైతులు జీలుగ పొందగలరు అని అన్నారు. రైతులు జీలుగా వేయడం వలన ఎకరానికి 10 టన్నుల పచ్చిరొట్ట ఎరువు లభిస్తుంది. నేలలో సేంద్రియ పదార్థం వేయడం వలన సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయి, జీవ రసాయన చర్యల వలన నేలసారం పెరుగుతుంది, చౌడు భూముల పునరుద్ధరణకు పచ్చి రొట్టె ఎంతవ్వలు ఉపయోగపడతాయి అని పలు అంశాలు తెలియజేశారు. ఎకరానికి జీలుగ 12 నుంచి 15 కిలోల విత్తనం అవసరమవుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్ కుమార్ గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు, స్వాతి, మమత, సుభాష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ప్రధాన కార్యదర్శి రవి, రైతులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్‌కు ఆర్థిక సహాయం

- అందజేసిన డాక్టర్ శ్రీనివాస్, రాములు

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన నిజాంపేట నర్సింగ్ హెూమ్ యజమాని డాక్టర్ శ్రీనివాస్ తన వంతు సహాయంగా ఓపెన్ జిమ్ కోసం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇదే గ్రామానికి చెందిన దేశాయ్ బీడీ





టేకేదారుల సంఘం అధ్యక్షులు లచ్చపేట రాములు రూ.11, 121/-లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన యువకులు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామనడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కాన్సెప్ట్‌తో యువత ముందుకు రావడం చాలా సంతోషం. ఈ కార్యక్రమంలో చీకోటి వెంకటేశం, జీడి తిరుపతి గౌడ్, సెనగపల్లి తిరుపతి, బజార్ వినయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE AT MEDAK
G.W.O.P. NO: 1 OF 2024

Between:
Embari Ravi S/o. Embari Narsimlu Aged about 33 years, Occ: Agrl, R/o.H.No: 1-77/1,Chinna Chinta Kunta Village, Narsapur Mandal, Medak District.
....Petitioner

AND

1. Manne Vishnu S/o. manne mogulaiah, Age: Major, Occ: Agrl, Cell: 9959774138
2. Manne Balamani w/o. Manne Vishnu Age: Major, Occ: Household, Both are R/o. Devunipally Village,
.....Respondents

IN THE MATTER OF CUSTODY OF THE MINORS
1. Embari Reshwanth Teja S/o. Embari Ravi Aged about 09 years, Occ: Minor Student,
2. Embari Sahasra D/o. Embari Ravi Aged about 05 years, Who is under the care and custody of her respondents

THE PARTICULARS ARE REQUIRED UNDER SECTION 10 (1) OF GUARDIANS AND WARDS ACT ARE AS UNDER

A.	Name Sex Religion Date of birth	1. Embari Reshwanth Teja S/o. Embari Ravi, Male Aged about 09 years, Hindu DOB: 15/08/2013 2. Embari Sahasra D/o. Embari Ravi, Female

బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశంకు సత్కారం

నవ తెలంగాణ-సిద్దిపేట



హైదరాబాద్‌లో తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరుగుతున్న రెండు రోజుల బాల సాహిత్య సమ్మేళనంలో భాగంగా బాలసాహిత్య పరిణామాలు అన్న అంశంపై ప్రసంగించిన కవి ఉండ్రాళ్ళ రాజేశంకు తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధాన కార్యదర్శి జై చెన్నయ్య, గరిపల్లి అశోక్, కృష్ణకుమారి, పైడిమర్రి రామకృష్ణ, అమరావతి నీరజ తదితరుల చేతుల మీదుగా సత్కారం పొందారు. రెండో రోజు సమావేశంలో సిద్దిపేటకు చెందిన బాల సాహిత్య రచయితలు పెందోట వెంకటేశ్వర్లు, జెగ్గారి నిర్మల, వేలేటి శైలజ తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే, మాధవసేవ

నవతెలంగాణ-గజ్వేల్



సోషల్ మీడియా ద్వారా బాలుడి అనారోగ్య విషయం తెలుసుకున్న ఎంఎస్ఆర్ అధినేత నీలం మధు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామంలో పిట్ల స్వామి కుమారుడికి కిడ్నీలు పనిచేయని విషయాన్ని సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకున్న నీలం మధు ఎంఎస్ఆర్ సంస్థ ప్రతినిధుల ద్వారా ఈ సాయాన్ని అందించారు. ఆరోగ్య పరిస్థితిని కాంగ్రెస్ నేత నీల మధు స్థానికులను, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాలుని కోసం మరింత సాయం చేయడానికి కూడా వెనకాడమని ప్రతినిధులు తెలిపారు. బాలుడి ఆరోగ్య సమస్య గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, ములుగు మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగని రవి, గుంటుక శ్రీనివాస్, కాశాబోయిన శేఖర్ ముదిరాజ్, ఇబ్రహీం పాల్గొన్నారు.

సంకట విమోచన హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం

నవతెలంగాణ-మర్కుక్



మండల కేంద్రమైన మర్కుక్ గ్రామములో గల శ్రీ సంకట విమోచన హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవంగా జ్ఞాన గుణ సాగర చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో నిర్వహించారు. గురువారం ఉదయం గణపతి పూజ , విశేష మన్యు సూక్తాభిషేకము, హెూమం, 1008 తమలపాకులతో అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాన్ని రాజన్నగారి రాంరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. పురోహితులు అప్పాల మాధవ శర్మ, కార్తీక్ శర్మ, అనంత శర్మ,శశిధర్ పంతులు, బృందం అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన గుణ సాగర చారిట్రబుల్ చైర్మన్ సాయిని మహేష్, ఎంపీటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, కోండపోశమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ మాదవరెడ్డి, సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సుర్వీ బాలనర్సయ్య, శ్రీనివాస్ గుప్తా, బాపురెడ్డి,సాయిరెడ్డి, దామోదర్ రెడ్డి, లింగ భాస్కర్ ముదిరాజ్, హనుమాన్ భక్త బృందం, గ్రామస్థులు, తదితరులున్నారు.

వాడవాడల జెండాలను ఆవిష్కరించాలి

- మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదిన మున్సిపల్ పరిధిలో జాతీయ జెండాలను ఎగురవేయాలని మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని వారు కోరారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కౌన్సిల్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కేసీఆర్ నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిని రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గుర్తు చేసుకోవాలన్నారు. గతంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రజిత గౌడ్, బాలమణి శ్రీనివాసరెడ్డి, చందనా రవీందర్, అత్తిలి శ్రీనివాస్, లక్ష్మీ కిషన్ రెడ్డి, శ్యామల మల్లేశం యాదవ్, బొగ్గుల చందు, రహీముద్దీన్, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, ఉప్పల మెట్టయ్య, మరికంటి వరలక్ష్మి కనకయ్య, గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు నవాజ్, బాకీ స్వామి, మామిడి శంకర్, కాశీం తదితరులు పాల్గొన్నారు.

కులవివక్షకు పాల్పడిన వ్యక్తులను శిక్షించాలి

- ఏబిఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాడిచెట్టు భూమయ్య

నవతెలంగాణ-బెజ్జంకి



జిల్లాలోని సీతారాంపల్లి గ్రామంలో హనుమాన్ దీక్ష చేపట్టిన దళిత సామాజిక వర్గాలపై గ్రామంలోని పలువురు అగ్రవర్ణాల వ్యక్తులు కులవివక్ష చూపడం అనాగరికతకు నిదర్శనమని ఏబిఏవైఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు తాడిచెట్టు భూమయ్య అన్నారు. అసభ్య పదజాలంతో దూషించి కులవివక్షకు పాల్పడిన అగ్రవర్ణ వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధికి చిరునామాగా నిలిచిన సిద్దిపేట జిల్లాలో కులవివక్ష అనావాళ్ళు మళ్లీ బహిర్గతమవ్వడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి సంఘటన మళ్లీ పునరావృతమవ్వకుండా పోలీస్ శాఖాధికారులు అగ్రవర్ణ వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో అంబేద్కర్ యువజన సంఘాల అధ్వర్యంలో మరో ఉద్యమం చేపడుతామని భూమయ్య హెచ్చరించారు.

ఘనంగా శ్రీ వేణుగోపాలుడి విమాన రథోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం



నవతెలంగాణ-వర్గల్

ప్రసిద్ధ వర్గల్ శ్రీ వేణు గోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారి విమాన రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారు జామున వేద పండితుల మంత్రోచ్చరణలు , భక్తజనుల జయ జయ ధ్వనుల మధ్య రథ ప్రతిష్ట నిర్వహించి శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారిని విమానరథంపై అధిష్టింపజేశారు. ఉదయం 9 గంటల వరకు భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోగా, అనంతరం వర్గల్ పురవీధుల్లో విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజన సందోహం మధ్య ఊరేగించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలాదరుల భజనలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకోగా, ఈ కార్యక్రమాల్లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు, జెడ్పిటిసి బాలు యాదవ్, మాజీ జెడ్పిటిసి యాదా గౌడ్, ఎంపీపీ లతా రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ మోహన్, ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ చైర్మన్ రాఘవరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, ప్రభుదాస్ గౌడ్, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌరారం ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించగా, గీతా జ్ఞాన మండలి నిర్వాహకులు పొద్దుటూరి రాజులు గుప్త, ఆలయ జీర్ణోద్ధరణ దాత టేకులపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు ఏర్పాట్లు చేశారు. కాగా విమాన రథోత్సవాన్ని పురస్కరించుకొని తూంకుంట గోపాల్ రెడ్డి దంపతులు పుష్పాలంకరణ దాతగా వ్యవహరించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్,
- డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్‌లు కార్యకర్తలకు సూచించారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఎస్సీ విభాగం మండల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడేలా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందన్నారు. పార్టీ కష్టకాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు లబ్ది చేకూరే విధంగా తనవంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం విజయు కుమార్‌ని గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్, రూరల్ మండల అధ్యక్షులు గరిపల్లి రాములు యాదవ్, ఉప అధ్యక్షులు సంధబోయిన పర్శరాం, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, నాయకులు ప్రశాంత్, రాజేందర్, రమేష్ , నరహరి, మల్లేశం, కనకయ్య పుట్ల యేసు , బాలయ్య పొన్నాల రాజేష్, మెట్ల అజయ్, శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము రాజు, కోదాడి రమేష్, బండి శివకుమార్, పుల్లూరు కనకయ్య మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గం ఐక్య పోరాటాలు నిర్మించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి.





నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

సరళీకృత ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ ఐక్య పోరాటాలు నిర్మించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సరళీకృత ఆర్థిక విధానాలు సవాలు కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం పద్మ అధ్యక్షతన నిర్వహించిన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాముని కోపాలస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో 1991 నుంచి సరళీకృత ఆర్థిక విధానాలు ప్రారంభమయ్యాయని, ఆనాటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో నూతన సరళిక ఆర్థిక విధానాలకి అద్యం పోశారన్నారు. వాటి ఫలితంగా దేశంలో ప్రపంచ పెట్టుబడిదారులకి ఎలాంటి షరతులు లేకుండా పెట్టుబడులు పెట్టి లాభాలు అర్జించే విధంగా దారులు తెరిచారన్నారు. వాటి ఫలితంగా దేశానికి ఎలాంటి దిగుమతి సుంకాలు విధించకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వీలు కల్పించారన్నారు. వీటి ఫలితంగా కోటీశ్వరులు శతకోటీశ్వర్లుగా తయారు కాగా, పేదలు మరింత పేదలుగా మారుతున్న పరిస్థితి నెలకొందన్నారు. దేశంలో సంపద అంతా ఒకవైపు పోగవుతుంటే మరోవైపు పేదరికం పెరుగుతుందన్నారు వీటికి కారణం ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ ప్రపంచీకరణ సరళీకరణ విధానాలతో దేశంలో పేదరికం నిరుద్యోగం దారిద్రం పెరిగిపోతుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సరళికర ఆర్థిక విధానాన్ని బాగా ఉపయోగించుకొని గత కాంగ్రెస్ కంటే ఒక అడుగు ముందుకేసి అడ్డు అదుపు లేకుండా బడా కార్పొరేటర్ శక్తులకి కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేసి రాయితీలు కల్పించిందన్నారు. పైగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కారు చౌకగా కార్పొరేట్ శక్తులకి అమ్ముతున్నారన్నారు. ఇన్సూరెన్స్ రంగం, బ్యాంకింగ్ రంగం రైల్వేలు హిందుస్థాన్ జింక్ హెచ్.ఎల్ మారుతి ఉద్యోగం ఇండియన్ పెట్రోల్ కెమికల్స్ ఐడిఎఫ్సి లాంటి అనేక సంస్థలు ప్రైవేటీకరణ చేతుల్లోకి వెళ్లాయన్నారు. 27 రకాల బ్యాంకులను 12 బ్యాంకులకు కుదించారన్నారు. నేషనల్ మాంటేషన్ పేరిట ఆరు లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తులను పెట్టుబడిదారులకి తాకట్టు పెట్టారన్నారు. దేశంలో ఆర్థిక మాంద్యం ఆర్థిక సంక్షోభం వీటికి తోడుగా కరోనా జిఎస్టి పెద్ద నోట్లు రద్దు ఇలాంటి చర్యల కారణంగా నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు 28% వరకు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారన్నారు. వారి హక్కులకు ఉన్న 29 రకాల చట్టాలను రద్దు చేశారన్నారు. వీటి ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం కనీస వేతన చట్టం సమ్మెకు సంఘం పెట్టుకునే హక్కు అసంఘటితరంగా హక్కు తదితర హక్కులను కాలా రాసింది బీజేపీ ప్రభుత్వమన్నారు. ఇప్పటికే బీజేపీ పాలిత ప్రాంతాలలో కనీస వేతన రూ.170 లు ఉండాలని చట్టమే చేసిందన్నారు. వీటిని ప్రశ్నించిన వారిపై కులం పేరా మతం పేరా ప్రాంతీయ పేరా దాడులు చేస్తూ వస్తుందన్నారు. రాబోయే కాలంలో ఏ ప్రభుత్వాలు వచ్చినా సరే అవలంబిస్తే వాటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యతతో పోరాడాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన కార్మిక వర్గానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, తునికి మహేష్, జిల్లా కమిటీ సభ్యులు మామిడాల కనకయ్య, అమ్ముల బాల నర్సయ్య, దేవులపల్లి రాజమౌళి, నాయకులు కొమురయ్య, రాజనర్సయ్య, యాదగిరి, మల్లయ్య, ఎల్లయ్య, అండాలు, ప్రభాకర్, మహేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

కార్పొరేట్, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

- సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య









నవతెలంగాణ-గజ్వేల్

కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాలని సీ ఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య పిలుపునిచ్చారు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ కార్యాలయంలో జెండావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సరళీకృత ఆర్థిక విధానాలు కార్మిక వర్గం సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం దేశవ్యాప్తంగా 22 సార్వత్రిక సమ్మెలు నిర్వహించిందన్నారు. 1991లో నూతన ఆర్థిక విధానాలు ప్రారంభమయ్యాయని, అటల్ బిహారీ వాజ్పేయి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పెద్ద మొత్తంలో ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వ రంగ సంస్థల ఉపసంహరణ శాఖ, నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలు కార్పొరేట్ ప్రైవేట్ శక్తులకు తక్కువ ధరలకు అమ్మి వేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు వస్తున్న జాబులు కోల్పోవడం జరిగిందని నవరత్న మహా రత్న లాంటి పబ్లిక్ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారన్నారు. రక్షణ రంగంలో ప్రైవేట్ శక్తులకు అప్పగించడం ద్వారా దేశ సార్వభౌమత్రం ప్రమాదంలో ఉందన్నారు. అంతర్జాతీయంగా డబ్ల్యూటీవో ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంకుతో ఒప్పందం కుదుర్చుకుని దేశంలో ఉన్న రైతాంగాన్ని నష్టపరిచే విధంగా కార్మిక వర్గం ఉపాధి దెబ్బ తీశారని చెప్పారు. కార్మిక చట్టాలు రద్దు చేయడం ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు నిర్వీర్యం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ప్రజలను ఐక్యం కానివ్వకుండా కులం పేరుతో మతం పేరుతో విభజిస్తూ ద్వేష భావాలు రెచ్చగొట్టడం జరుగుతుందని విమర్శించారు. 12 గంటల పని విధానం నూతన కార్మిక కోడులకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల కోసం ప్రైవేట్ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి నాయకులు రవి, రంగారెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, నరసింహులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-కొండపాక

సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీఐటీయూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొండపాకలో జెండావిష్కరణ కావించారు. నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక సరళీకరణ ఆర్థిక విధానాలపై సమరశీలంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. గురువారం కొండపాక మండలంలోని విశ్వనాథ్ పల్లి రవీంద్ర నగర్ సిఐటియు ప్రజా సంఘాల కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య మాట్లాడుతూ సిఐటియు కార్మిక సంఘం ఏర్పడి నేటికీ 54 సంవత్సరాలు అవుతుందని ఈ 54 సంవత్సరాల కాలంలో సిఐటియు కార్మిక సంఘం కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ నేటి ప్రభుత్వాలు దేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ సరళీకరణ పేరుతో ఆర్థికంగా కార్మికులను దోచుకునే పద్ధతిని అవలంబిస్తూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని మండిపడ్డారు. ఈ నూతన ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల కార్మికులు వారి కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారన్నారు. నూతన యంత్రాలను ప్రవేశపెట్టి కార్మికులకు పని లేకుండా చేస్తున్నారని మరోపక్క పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. కార్మికులంతా సంఘటితమై ఐక్య పోరాటాలు దేశవ్యాప్తంగా నిర్వహించాలని రాబోయే రోజుల్లో సిఐటియు నిర్వహించే పోరాటాల్లో కార్మిక వర్గం ఏకమై కార్మికులంతా పోరాటాల్లో పాల్గొనాలని కోరారు. పోరాటాలతోటే మన హక్కులను సాధించుకోగలుగుతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్మా కొమురయ్య సిఐటియు మండల నాయకులు జాలిగామ ప్రభాకర్ ఆరుట్ల నరసయ్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కనకాచారి లక్ష్మి కనకవ్వ నర్సింలు కనకయ్య ఐలయ్య రాజు వెంకటయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొమురవెల్లి కనకయ్య బెల్లమయ్య పరుశరాములు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిన సీఐటీయూ 5 దశాబ్దాలుగా కార్మికుల హక్కుల పరిరక్షణ , వేతనాల కోసం జరిగిన పోరాటాల్లో ముందంజలో ఉంటుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తునికిమహేష్ అన్నారు. గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో సీఐటీయూ 54 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐటీయూ జెండాను అయన ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కలకత్తాలో సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు జరిగిన 22 దేశవ్యాప్త సమ్మేళనం జయప్రదం చేయటంలో కార్మిక వర్గాన్ని ఐక్యపరిచి ఐక్య పోరాటాలను నిర్వహించడంలో సీఐటీయూ పని చేసిందని వివరించారు. కార్మిక సంఘాలహక్కులు వేతనాలు వరకు మాత్రమే పరిమితం కాకుండా అన్ని రకాల దోపిడీని అంతమొందించడం సీఐటీయూ లక్ష్యమని ఆయన తెలిపారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనాలు నెలకు రూ.26 వేలు అమలు చేయాలని, స్కీం వర్కర్లని కార్మికులుగా గుర్తించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తునికి శ్రీకాంత్, గ్రామ పంచాయతీ కార్మికులు రాకం నరేష్, నర్సయ్య, మల్లయ్య, భావన నిర్మాణ సంఘం నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడేది సీఐటీయూ ఒక్కటేనని సీఐటీయూ జిల్లా నాయకులు, నంగునూరు మండల సీఐటీయూ అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి అన్నారు. గురువారం నంగునూరు మండల కేంద్రంలో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది సీఐటీయూ మాత్రమేనని 1970లో ఏర్పడిన నాటి నుంచి కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించి అనేక హక్కులు సాధించుకున్నారన్నారు. రాబోయే కాలంలో కార్మికుల పక్షపాతిగా ఉంటూ వారి సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించుకుంటామన్నారు. సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దేవులపల్లి బాల్ నర్సవ్వ, కలవ్వ, పోచవ్వ, నర్సింలు, కనకవ్వ, భాగ్యవ్వ, సౌజన్య, కర్ణ, దేవవ్వ, సత్తయ్య, జీడికంటి కనకవ్వ, పర్శరాములు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



రేవంత్ సర్కారుకు రోజులు దగ్గర పడ్డాయి

- కాకతీయ కళాతోరణం కదిలిస్తే రేవంత్ రెడ్డి కుర్చీ కదులుతుంది.
- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయని ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా మేధావులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా నిలబడలేదన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వంగా ఐదు నెలల్లోనే ముద్రపడ్డదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య సఖ్యత లేదని ఆయన విమర్శించారు. ప్రభుత్వంలో ఎవరి నిర్ణయాలు వారే తీసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మంత్రి కూడా వినడం లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ గులామీగా మారిందన్నారు. సీమాంధ్ర నాయకుల చేతుల్లోకి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెళ్లిపోయిందని ఆయన విమర్శించారు. దశాబ్ది ఉత్సవాలు జరిపే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆయన పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి విధానాలు సీమాంధ్ర నాయకుల కనుసన్నల్లో నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. ప్రజల్లో మార్పు తీసుకురావాలే తప్ప తెలంగాణ తోరణాలను ప్రభుత్వ గుర్తింపులను మార్పులు చేయడం కాదన్నారు. 14 సంవత్సరాల పోరాటంతో రాష్ట్ర ఏర్పాటుతోనే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారని ఆయన మర్చిపోవద్దన్నారు. కాకతీయ కళాతోరణం తొలగిస్తే రేవంత్ రెడ్డి కుర్చీ కదులుతుందన్నారు. దుర్మార్గమైన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం వేదికగా మారిందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, వైస్ చైర్మన్ జకీయొద్దీన్, కౌన్సిలర్లు బబ్బురి రజిత, గోపాల్ రెడ్డి, బలమని, రహీం, తలకొక్కుల దుర్గాప్రసాద్, కిషన్ రెడ్డి, గంగిశెట్టి రవీందర్, మరికంటి కనకయ్య అత్తిలి శ్రీనివాస్ మామిడి శ్రీధర్ కౌన్సిలర్లు వార్డ్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మనుషులంతా ఒక్కటే అందరూ సమానులే

- గ్రామంలో సంఘటన దురదృష్టకరం
- మూఢనమ్మకాలు నమ్మొద్దు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- కనువిప్పు కార్యక్రమంలో సీఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



మనుషులంతా ఒక్కటే అందరూ సమానులేనని ప్రతి ఒక్కరూ కలిసి ముందుకు సాగాలని సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, ఎస్ఐ అపూర్వ రెడ్డి అన్నారు. పోలీస్ కమిషనర్ అనురాధ ఆదేశాల మేరకు బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామంలో పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో జరిగిన సంఘటన దురదృష్టకరం మనుషులంతా ఒక్కటే అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని సూచించారు. కులాలు మతాల పేరుతో మనుషులను విభజించవద్దని రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం స్వేచ్ఛగా జీవించాలని తెలిపారు. కులాలు మతాల పేరుతో గ్రామాలలో వివక్ష చూపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలసి మనిషిని మనిషిగా గౌరవించి ఎలాంటి తారతమ్యాలకు తావివ్వకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలు నమ్మవద్దని, సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిన్నచిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దు తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని, విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రశీదు తీసుకోవాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సైబర్ ల్యాబ్ డి4సి ప్రారంభం

- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి: అధునాతన హంగులతో కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా నూతన సైబర్ ల్యాబ్ డి4 సి (జిల్లా సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్)ను గురువారం జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ ఐ.టి., సైబర్ సెల్ లను కలుపుతూ అన్ని విభాగాలు ఒకే దగ్గర విధులు నిర్వహించే విధంగా పూర్వం ఉన్నటువంటి ఐ.టి., సెల్ ను ఆధునికరించి, అన్నిరకాల సధుపాయాలతో కార్పొరేట్ కార్యాలయాన్ని తలపించే విధంగా నూతన సైబర్ ల్యాబ్ ను ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు . ఈ సైబర్ ల్యాబ్ నందు అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన సిబ్బంది ఉంటారని, వీరు జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ లలో తలెత్తిన సమస్యలను నివత్తి చేయడంతో పాటు టెక్నికల్ సపోర్ట్ అందించడం జరుగుతుంది అన్నారు. ఈ సైబర్ ల్యాబ్ నందు వివిధ పోలీసు స్టేషన్ నుండి వచ్చే టెక్ టీం సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ. సంజీవ రావ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ. కళ్యాణి, డియస్పి. లు సత్యయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, రామ్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, డి4సి డియస్పి వేణుగోపాల్ రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్స్, మల్లేష్, విజయ్ క్రిష్ణ, ఐ. టి. సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఊట్ల అయ్యప్ప ఆలయంలో ఉత్సవాలు



నవతెలంగాణ-జిన్నారం: జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను అయ్యప్ప భక్తులు స్థానిక గ్రామస్తులు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ నేపథ్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు, 18 మెట్ల ప్రత్యేక పడిపూజ కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్త బృందం, నిర్వాహకులు స్థానిక గ్రామస్తులు పాల్గొని అయ్యప్ప స్వామినీ దర్శించుకున్నారు.

సీఐటీయూ ఆవిర్భావం ఒక మైలురాయి

- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి



నవతెలంగాణ-జగదేవపూర్

భారత కార్మిక ఉద్యమ చరిత్రలో సిఐటియు ఆవిర్భావం ఒక మైలురాయి అని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి అన్నారు. సిఐటియు 54 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా జగదేవపూర్ మండలం లోని మునిగడప గ్రామం లో సిఐటియు జెండాను సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మరాటి కృష్ణమూర్తి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల తో సిఐటియు అనేక కార్మిక పోరాటాలు చేసిందని, కంపెనీలలో వేతన ఒప్పందాలు చేసింది అని, నిరంతరం కార్మికుల కార్మికుల సంక్షేమం కోసం పోరాటం చేసేదే సిఐటియు సంఘం అని అన్నారు. అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, విద్యుత్ తదితర రంగాలలో పనిచేసే కార్మికులందరికీ కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ లోపల నర్సింలు, హమాలి సంఘం అధ్యక్షులు ఘోరమైన సంతోష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కురాడపు బాలింగం, ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు దశరథ, హమాలి సంఘం నాయకులు దేవిని శ్రీను, అనిల్, గ్రామపంచాయతీ సంఘం నాయకులు తుప్ప నాగరాజు, తిరుపతి, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ అనుమతుల ప్రకారం వెంచర్స్ ఉండాలి

- సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ అనుమతులు ప్రకారం వెంచర్స్ ఉండాలని సిద్దిపేట జిల్లా అదనం కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో నాలుగు వెంచర్లను ఆమె పరిశీలించి పలు సూచన సలహాలు అధికారులకు ఇచ్చారు. ప్రభుత్వ అనుమతులు పొందిన వెంచర్లు వారు సూచించిన విధంగానే ఏర్పాటు ఉండాలని రోడ్లు, అండర్ డ్రైనేజీ, ఇతర సౌకర్యాలు సూచించినట్లయితే ఏర్పాటు చేయాలన్నారు. వెంచర్లను పరిశీలించిన వారిలో గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య తదితరులు ఉన్నారు.

కుట్టుమిషన్ల కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్.

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు డ్రస్సులు కుట్టుతున్న మిషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని నాణ్యత ఉండాలని కమిషనర్ సూచించారు.

కుల దురహంకారులను అరెస్ట్ చేయాలి

- ఎమ్మెల్యే మాణిక్‌రావుకు సమతా సైనిక్ దళ్, బుద్ధిస్ట్ సొసైటీ నాయకులు వినతి



నవతెలంగాణ -జహీరాబాద్

కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్నటువంటి దుండగులను కఠినంగా శిక్షించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి బాలరాజ్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు కు మెమోరండాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోహిర్ మండల్ బడంపేట్ గ్రామంలో ఈనెల 18న బేగరి నర్సింలు ను విచక్షణారహితంగా కొట్టి చంపిన 9 మంది అగ్రకులాలకు చెందిన వారిపై ఫిర్యాదు చేసినా కేవలం ముగ్గురిపై మాత్రమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి మిగతా దుండగులైన పక్షపాత ధోరణిని అవలంబిస్తున్నారని అన్నారు. స్పందించిన ఎమ్మెల్యే మాణిక్యరావు వెంటనే సంగారెడ్డి ఎస్పీ కి ఫోన్ చేసి నర్సింలు హత్య కేసులో ఎంతమంది అయితే నిందితులు ఉన్నారో వారిపై తక్షణమే ఎఫ్ఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలించాలని కోరారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేసి నర్సింహులు కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బాలరాజు, జిల్లా అధ్యక్షులు కర్ధం రవికుమార్, టిఆర్ఎస్ నాయకులు బండి మోహన్, డివిజన్ జనరల్ సెక్రెటరీ మోహన్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, సభ్యులు విక్కీ, బుద్ధిష్ట నాయకులు గోపాల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో కాంగ్రెస్ శ్రేణుల శ్రమదానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలోని శ్మశానవాటిక అవరణంలో మట్టితో చదునుచేసి శుభ్రపరిచినట్టు గురువారం గ్రామ కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఇందులో నాయకులు శానగొండ శరత్ కుమార్,గ్రామ శాఖ అధ్యక్షుడు,పవాడీ ఉమేష్,పంతం పాపయ్య, అమరాజు నవీన్,పవాడి రమేష్,కొంకటి రాజు,పంతం కోటేశ్వర్,తోట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



కలెక్టర్‌కు వినతి పత్రం

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపాలిటీ లో నెలకొన్ని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ మనో చౌదరిని కలిసినట్లు కౌన్సిలర్ రియాజ్, నాయకులు ఆనంద్, బుచ్చిరెడ్డిలు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ వార్డుల్లో ఉన్న సమస్యల తో పాటు, సిద్దిపేట పట్టణం లోని పలు సమస్యలు వివరించడం జరిగిందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున, ఎలక్షన్ కోడ్ ముగిసిన వెంటనే సమస్యల పైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా సిద్దిపేట పట్టణం లో కొనొకోర్పాస్ చెట్లు కరెంటు తీగలకు చుట్టుకొని, కరెంటు సరఫరాకు అంతరాయం కలిగిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని తెలుపగా, కరెంటు వైర్ల కింద చెట్లు ఉంటే కరెంటు డిపార్ట్మెంట్ వారు వారి అవసరాన్ని బట్టి చెట్ల కొమ్మలు, ఎలాంటి షరతులు లేకుండా కొట్టవచ్చు అని, ప్రజలకు కరెంటు అంతరాయం కాకుండా చూడాలని ఆదేశాలు ఇస్తాము అని హామీ ఇవ్వడం జరిగిందనీ తెలిపారు

ప్రతి జొన్న గింజ కొంటాం

- ఆర్డీవో రాజు



నవతెలంగాణ-రాయికోడ్

రైతులు పండించిన ప్రతి జొన్న గింజలు కొంటామని జహీరాబాద్ ఆర్డిఓ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రమైన రాయికోడ్ లోని మార్కెట్ యార్డ్ లో సిసిఐ ద్వారా కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అంతకుముందు సీసీఐ వారు వర్షానికి తడిసిన జొన్నలను కొనుగోలు చేయమని చెప్పడంతో, రైతులు ఆందోళనకు దిగారు. నాణ్యత ఉన్నటువంటి జొన్నలకు ఒకరేటు వర్షానికి తడిసిన జొన్న లకు ఒకరేటు చెప్పడం సరైనది కాదని రైతులు ఆందోళన చేపట్టారు. హుటాహుటిన ఆర్డీవో అక్కడికి విచ్చేసి రైతులు పండించిన ప్రతి జొన్నాలను కొనుగోలు చేస్తామని రైతు లకు హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

ఐక్య పోరాటాలే సీఐటీయూ నినాదం..

- దుబ్బాకలో ఘనంగా జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-దుబ్బాక

సిద్ధిపేట జిల్లా దుబ్బాక పురపాలిక కేంద్రంలోని వైశ్య భవన్ లో గురువారం "సరళీకృత ఆర్థిక విధానాలు కార్మిక వర్గం పై ప్రభావం" అనే అంశంపై సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ సిద్దిపేట జిల్లా కోశాధికారి జీ.భాస్కర్ మాట్లాడుతూ... భారత కార్మికోద్యమ చరిత్రలో సీఐటీయూ ఆవిర్భావం అనేది ఒక చారిత్రాత్మకమైన అవసర నేపథ్యంలో ఏర్పడ్డదని తెలిపారు.1970 మే 30 న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో ఆవిర్భవించిందని నేటికి 54 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందన్నారు.సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.సీఐటీయూ నినాదమే ఐక్యత పోరాటంతో ప్రారంభమై దేశవ్యాప్త కార్మిక సంఘంగా విస్తరించిందని గుర్తు చేశారు.నూతన ఆర్థిక విధానాలు దేశంలో 1991లో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తెచ్చారని ముఖ్యంగా సరలీకరణ, ప్రైవేటీకరణ,ప్రపంచీకరణ పేర్లతో అమలు చేయడానికి ప్రయత్నం జరిగిందని తెలిపారు.ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి దేశంలో నూతన ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టారని వీటి వలన పెట్టుబడుల సేకరణ పేరిట విదేశీ,స్వదేశీ కార్పొరేట్ ధనవంతులకు పన్నులను అనూహ్యంగా తగ్గింపు చేయడం, నిబంధనలన్నిటిని సడలింపు చేసి కార్మిక చట్టాలను కూడా సరళం చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ప్రారంభమైందని గుర్తు చేశారు.ఈ విధానాలు 2014 తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మరింత దూకుడుగా అమలు చేస్తున్నారని విమర్శించారు.మతోన్మాద కార్పొరేట్ విధానాలతో దేశంలోనే ప్రభుత్వ రంగ సంస్థలైన ఎయిర్ ఇండియా,హిందుస్థాన్ జింక్ ,ఎల్ఐసీ,హెచ్సీఎల్ లాంటి అనేక సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ దేశ సంపదను లూటీ చేస్తున్నారని విమర్శించారు.27 బ్యాంకులను 12 బ్యాంకులకు కుదించి వాటిని మరింత తగ్గించి కార్పొరేట్లకు అప్పగించాలన్న కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇన్సూరెన్స్,రైల్వే,ఎల్ఐసీ రంగాలలోకి విదేశీ,స్వదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తూ షేర్లను అమ్మేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ఈ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు పెనుముప్పుగా మారుతుందని,దీనికి వ్యతిరేకంగా సీఐటీయూ మొదటి నుండి దేశవ్యాప్తంగా 22 జాతీయ సమ్మె లు నిర్వహించిందని గుర్తు చేస్తారు.29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసే విధానాలు బీజేపీ మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందని మండిపడ్డారు.ఈ నాలుగు లేబర్ కోడ్ లను ఇప్పటికే గుజరాత్, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అమలు జరుగుతున్నాయని విమర్శించారు.ఈ పదేండ్ల కాలంలో నిరుద్యోగం ఎన్నడూ లేని విధంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.హంగర్ ఇండెక్స్ రిపోర్ట్ ప్రకారం 125 దేశాల్లో ఆకలి సూచిలో మన దేశం 111వ స్థానంలో ఉండడం ఆందోళన కలిగించే విధానమని, దీనికి బీజేపీ ప్రభుత్వ విధానాలే కారణమని అన్నారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా సీఐటీయూ దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలను కార్మికులను ఐక్యం చేసి ఒకే వేదికపై దేశవ్యాప్త సమ్మెలకు పోరాటాలకు పిలుపులు తీసుకున్నదన్నారు.కార్మికులు ఐక్యంగా ఉండకుండా కులం,మతం,అస్తిత్వ భావజాలతో కార్మికుల మధ్యన భావోద్వేగాలు రెచ్చగొడుతూ కార్మికుల ఐక్యతకు విఘాతం కలిగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులపై దాడి జరుగుతుందని రిజర్వేషన్ లు సైతం రద్దు చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. ఇందులో భాగంగానే సీఏఏ ,ఎన్ ఆర్ సీ,ఎన్ పీఆర్ లను తీసుకువచ్చిందని,370 ఆర్టికల్ ని రద్దు చేసిందని మణిపూర్, అస్సాం, మిజోరం తదితర ఈశాన్య రాష్ట్రాలలో మైనార్టీ గిరిజనులపై అత్యాచారాలు,హత్యలు జరిగాయని తెలిపారు.ఈ నేపథ్యంలో సీఐటీయూ దేశవ్యాప్తంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేస్తూ రాజకీయ చైతన్యం కల్పిస్తుందన్నారు .కార్మిక వ్యతిరేక,మతోన్మాద,కార్పొరేట్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతూ దేశాన్ని రక్షించే విధంగా ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు ఎల్లయ్య, రాజు, బాలరాజు, ప్రవీణ, వసంత, భాగ్యలక్ష్మి, శారద, మంజుల, లక్ష్మి, యాదమ్మ, కవిత, రాజు, మెరుగు రాజు, మల్లేశం, లింగం, కనకరాజు, వివిధ రంగాల కార్మికులు, పలువురు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో విచ్చవిడిగా మట్టిదందా

- గ్రామపంచాయితీ ట్రాక్టర్‌ను ఢీకొట్టిన మట్టి టిప్పర్
- ఇరువురు పారిశుద్య సిబ్బందికి తీవ్ర గాయాలు
- మెరుగైన చికిత్సకై రెనోవా ఆసుపత్రికి తరలింపు
- పారిశుద్య సిబ్బందిని పరామర్శించిన ఆసిఫ్



నవతెలంగాణ-మనోహరాబాద్

పారిశ్రామిక వాడలో మైనింగ్ అనుమతులతో ప్రతి నిత్యం వంద సంఖ్యలో మట్టి వ్యాపారులు టిప్పర్ల ద్వార విచ్చవిడిగా మట్టిని తరలిస్తున్నారు. కాగా పారిశ్రామిక వాడలోనే డంప్‌యార్డు ఉండడంతో పారిశ్యుద్య కార్మికులు చెత్తను డంప్ చేయడానికి వెళ్లిన ట్రాక్టర్‌ను మట్టి టిప్పర్ ఢీకొట్టడంతో ఇరువు సిబ్బందికి తీవ్ర గాయాలైన సంఘటన బుదవారం మద్యాహ్నం జరిగింది. వివరాల ప్రకారం మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో వంద ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని రైతుల నుంచి తీసుకుని పరిశ్రమలకు కేటాయించింది. కాగా పరిశ్రమలకు మట్టి అవసరం కావడంతో మట్టి వ్యాపారులు మైనింగ్ శాఖ నుంచి అనుమతులను తీసుకుని మట్టిని తరలిస్తున్నారు. కాగా ప్రతి నిత్యం వంద సంఖ్యలో టిప్పర్లను ఏర్పాటు చేసుకుని అనుముతులుండడంతో విచ్చలవిడిగా టిప్పర్ల ద్వార మట్టిని తరలిస్తున్నారు. కాగా బుదవారం మద్యాహ్నం సమయంలో కొండాపూర్ గ్రామపంచాయతీకి చెందిన పారిశ్యుద సిబ్బంది గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వార చెత్తను తరలింస్తున్నారు. డంప్ యార్డు పరిశ్రమలకు కేటాయించిన స్థలాలలోనే ఉండడంతో పారిశుద్య కార్మికులు ట్రాక్టర్ ద్వార చెత్తను తరలిస్తున్నారు. దాంతో విచ్చిలవిడిగా నడుస్తున్న మట్టి టిప్పర్ అదిక వేగంతో వచ్చిన టిప్పర్ ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. దాంతో గ్రాక్టర్‌పై ఉన్న పారిశుద్య కార్మికురాల్లు రుక్మాపురం పుష్ప, పిరంగి పుష్పలకు తీవ్ర గామఅయిగాయాలయ్యాయి. ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్‌కు మాత్రం గాయాలు కాకుండా బయటపడ్డాడు. కొద్దిలో తీవ్ర ప్రమాదం తప్పిందని పారిశుద్య కార్మికులు తెలుపుతున్నారు. రాత్రి వరకు మట్టి వ్యాపారులు గాయాలపాలైన పారిశుద్య సిబ్బందిని ఆసుపత్రిలో చికిత్స చేయించారు. దాంతో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ వారిని మెరుగైన చికిత్స కోసం కొంపల్లిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికత్సను చేయిస్తున్నారు.



గ్రామాల మధ్య గొడవలకు దారి తీసే పరిస్థితి

మైనింగ్ శాఖ ఇస్తున్న మట్టి పర్మిషన్‌లతో ఇరు గ్రామాల మద్య గొడవలకు దారితీసే పరిస్థితి నెలకొంది. పరిశ్రమలు కొండాపూర్ గ్రామ శివారులో ఉండడంతో కొండాపూర్ మట్టి వ్యాపారులను కాకుండా ముప్పిరెడ్డిపల్లికి చెందిన కొందరికి మట్టి తరలింపుకు అనుమతులు ఇవ్వడంతో కొండాపూర్‌కు చెందిన వ్యాపారులు తమ గ్రామంలో మీరు మట్టిని కొట్టవద్దని తామే మట్టిని తరలిస్తామంటూ ఇరు గ్రామాల మద్య గొడవకు దారితీస్తుంది. మైనింగ్ శాఖ అనుమతులను ఇవ్వడం తప్ప అనుమతులు తీసుకున్న వారు ఎంత వరకు మట్టిని తీస్తున్నారు. ఎంతలోతుగా తీస్తున్నారు అనే దానిపై మైనింగ్ శాఖ పరిశీలనలు మాత్రం చేయడంలేదు. అనుమతులు ఇవ్వడం చేతులు దులుపుకోవడం అనే చందంగా మైనింగ్ శాఖ పరిస్థితి ఉందని కొందరు వ్యాపారులు అంటున్నారు.

పారిశుద్య సిబ్బందిని పరామర్శించిన ఆసిఫ్

విషయం తెలుసుకున్న సిఐటీయూ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ తీవ్రగాయాలైన వారిని పరామర్శించి వారికి న్యాయం చేయాలని డామాండ్ చేశారు. విచ్చవిడిగా మట్టి టిప్పర్ల ద్వార డంపింగ్ యార్డు వద్దకు వెళ్లే పంచాయతీ కార్మికులకు భద్రతలేకుండా పోయిందని ఆయన అన్నారు. వెంటనే వారికి మెరుగైన చికిత్సను చేయించడంతో పాటు వారికి నష్ట పరిహారం ఇవ్వాలని ఆసిఫ్ డిమాండ్ చేశారు.

ఎరువుల దుకాణాన్ని సీజ్ చేసిన అధికారులు



నవతెలంగాణ-జగదేవపూర్

సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు సిబ్బంది, మరియు జగదేవపూర్ వ్యవసాయ అధికారులతో కలిసి చిన్న కిష్టాపూర్ గ్రామంలో గల శ్రీ అయ్యప్ప రైతు సేవ కేంద్రం సీడ్స్ ఫర్టిలైజర్ షాపులో తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా షాపు నడుపుతున్నందున జగదేవపూర్ అగ్రికల్చర్ అధికారి వసంతరావు షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని లేదా సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

యువతతో ఏమైనా సాధించవచ్చు

ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్ .గిరిధర్ రెడ్డి



నవతెలంగాణ -జహీరాబాద్

కార్యకర్తలే పార్టీకి బలం అని, పార్టీలో ఎన్ఎస్‌యుఐకి ఎంతో ప్రాధాన్యత ఉందని రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో తెలంగాణ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరీ తో కలిసి పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థి విభాగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని, దానికి అనుగుణంగానే యువత ముందుకు వచ్చి ఎన్ఎస్‌యుఐని బలోపేతం చేయాలని అన్నారు. ఈ. కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ కుదుపుద్దిన్, తాజుద్దీన్, పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, యూత్ నాయకులు అతర్ గౌరీ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలంలో నష్ట నివారణ చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



రానున్న వర్షాకాలనికి సంబంధించి ముందుగానే అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లాలోని రెవెన్యూ పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖ, అటవీశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, మునిసిపల్ శాఖ ల అధికారులతో వర్షాకాలం సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు పడితే తీసుకోవలసిన జాగ్రత్తలు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో, మున్సిపల్ పరిధిలో పాత ఇండ్లు భవనాలను అధికారులు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలంలో పాత ఇండ్లలో ప్రజలు ఉండకుండా ముందుగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మున్సిపాలిటీలో డిజాస్టర్ రిస్క్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు . ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలోని కల్వర్టులు బ్రిడ్జిలు, రోడ్డులు, రోడ్డు డైవర్షన్ లను అధికారులు పరిశీలించి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ ఇలాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా పంచాయతీరాజ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హరితహారం రెవెన్యూ ప్లాంటేషన్ ఓపెన్ ప్లాంటేషన్ స్కూళ్లలో ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన హరితహారం టార్గెట్లను పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు, అటవీ శాఖల అధికారులు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు సంబంధించిన అంశాలపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డీఆర్ఓ పద్మజారాణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని నిరాడంబరంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశపు మందిరంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లపై వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా తమ తమ కార్యాలయాల వద్ద నిర్వహించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో ఉదయం 8:30 గంటల వరకు పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించుకుని, జిల్లా అధికారులు అందరూ ఉదయం 9:00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. జిల్లా అధికారులు అందరు సమన్వయం తో ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులను స్మరించుకోవడం, గౌరవించుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజారాణి తో పాటి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి

- కలెక్టర్, పోలీస్ కమిషనర్ గ్రామాన్ని వెంటనే సందర్శించాలి
- సహపంక్తి భోజనాన్ని ఏర్పాటు చేయాలి
- గ్రామాన్ని సందర్శించిన దళిత సంఘం నాయకులు

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

కులం పేరుతో దూషించిన వ్యక్తులను గుడిలోకి రానివ్వకుండా అడ్డుకున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని సీతారాంపల్లి గ్రామంలో దళిత సంఘం నాయకులు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కుల పిచ్చి తో మనుషులను మనిషిగా చూడని దేశం ఏ వైపు నడుస్తుందో అర్థమవుతుందని అన్నారు.గ్రామంలో హనుమాన్ మాల వేసుకున్న మాదిగ కులానికి చెందిన వ్యక్తులను దొంగల శ్రీకాంత్ రెడ్డి భూమిరెడ్డి మహేష్ గౌడ్ కులం పేరుతో దూషిస్తూ గుడిలోకి రావద్దు అంటూ.. మీ తాత ముత్తాతలు గుడిలోకి రాలేదు మీరు కూడా గుడిలోకి రావద్దు అని దూషించిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ సీతారాం పల్లి గ్రామాన్ని సందర్శించి కుల మతాలు అతీతంగా సహంపక్తి భోజనాన్ని దళిత వాడలో ఏర్పాటు చేసి శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని అన్నారు. కుల వివక్షత నిర్మూలించడానికి ప్రతినెల సివిల్ రైట్స్ డే ప్రతి గ్రామంలో ఏర్పాటుచేసి అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా ఇన్చార్జి మల్లిగారి యాదగిరి,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పెరిక పరశురాం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కష్ణ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కపల్లి రాజు ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కొలీం మల్లేష్, బింగి పవన్ కళ్యాణ్ మాదిగ దివ్యాంగులకు చట్టం నాయకులు దండు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బంది ప్రతి రికార్డ్‌ను ఆన్లైన్ లో అప్డేట్ చేయాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ గాయత్రి దేవి



నవతెలంగాణ-కల్హేర్

వైద్య సిబ్బంది తాము చేసే పనిని ప్రతి రిజిస్టర్, ప్రతి రికార్డును ఆన్లైన్లో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసి ఉంచాలని సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ గాయత్రి దేవి అన్నారు. గురువారం నారాయణఖేడ్ డివిజన్ పరిధిలోని అన్ని పీహెచ్సీ సబ్ సెంటర్, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు ఎంఎల్ హెచ్ పి డాక్టర్లకు, సిహెచ్ఓ లకు, ఎంపీహెచ్వో లకు, సూపర్వైజర్లకు, పిహెచ్ సి డీఈఓ లకు , ఏఎన్ఎం లకు ఆన్లైన్ వర్క్ నమోదు గురించి సమావేశం నిర్వహించారు. ఏఎన్ఎంలు గర్భిణీల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి గ్రామాలలో సిబ్బంది పరిసరాలు పరిశుభ్రత పై అంటువ్యాధులపై ముందస్తు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ శశాంక్, డాక్టర్ బి సంతోష్ డిప్యూటీ డిఎంహెచ్ఓ, మెడికల్ ఆఫీసర్లు,ఎంఎల్ హెచ్ పిలు, సిహెచ్ ఓలు, ఎంపీహెచ్వోలు, సూపర్వైజర్లు, మెయిల్ వర్కర్లు , డీఈవోలు, ఏఎన్ఎంలు, తదితర సిబ్బంది, పాల్గొన్నారు.

పద్మ అవార్డులకు జూన్ 3 లోపు దరఖాస్తుకు అవకాశం

నవ తెలంగాణ-సిద్ధిపేట

గణతంత్ర దినోత్సవం-2025 సందర్భంగా వివిధ రంగాల్లో ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం అందచేసే పద్మ అవార్డులకు సిఫారసు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జె. నాగేందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన రాష్ట్ర, జాతీయ స్థాయిలో కళారంగం, సామాజిక సేవ, ప్రజాసేవ, విజ్ఞాన శాస్త్రం, ఇంజినీరింగ్, వ్యాపారము, పరిశ్రమలు, వైద్యశాస్త్రం, సాహిత్యం, విద్య, క్రీడలు ఇతర రంగాల్లో విశేశ కృషి చేసిన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. తాము చేసిన కార్యక్రమాలను 800 పదాలకు మించకుండ డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ డాట్ పద్మ అవార్డ్స్ డాట్ జీవో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో దరఖాస్తు నింపాలని సూచించారు. అట్టి దరఖాస్తులను సంబందిత ధవపత్రాలతో మూడు సెట్లను సిద్దిపేట పట్టణంలోని జయశంకర్ స్టేడియంలో ఉన్న జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయములో 3 వ తేదిలోపు పంపాలని కోరారు. ఇతర వివరాలకు 7780577861 లను సంప్రదించాలని కోరారు.

నిరుపేద కుటుంబానికి గురక పరశురాములు భరోసా



నవతెలంగాణ-మిరుదొడ్డి

నిరుపేద కుటుంబానికి భరోసాను అందిస్తూ వారికి అండగా నిలిచారు గ్రామ ఉపసర్పంచ్ పరుశరామలు. దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామంలో నిరుపేద కుటుంబంతో పాటు కుటుంబంలో కంటి చూపులేని పార నరసవ్వ,పార కిష్టయ్య, పార మల్లయ్య, కుంటుంబంలో వెలుగులు నింపే చిన్న ప్రయత్నంతో,వారి దీన స్థితిని చూసి చలించిపోయిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ గురక పర్శరాములు , 50 కిలోల బియ్యంతో పాటు వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి సేవ చేస్తే ఎంతో సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా మాజీ ఎంపిటిసి మండల నర్సింలు, భైరవ చారి, దీపంపల్లి కనకయ్య , బిట్ల నవీన్, బత్తుల నరసింహుల, పాశికంటి మహేష్, ఈదారి నరేష్, వినోద్, సతీష్, రాములు, డప్పు నరసింహులు మరియు గ్రామయుకులు పాల్గొన్నారు.ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన

అధికారులపై చర్య తీసుకోవాలి

టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన అధికారులపై చర్య తీసుకోవాలి అని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.అశోక్, బి.సాయిలు గురువారం ఒక ప్రకటన లో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మే 13 న పోలింగ్ విధులు నిర్వహించిన సిబ్బందికి రెమ్యూనరేషన్ తక్కువగా ఇచ్చారని అడిగినందుకు విధులు నిర్వహించిన ఉపాధ్యాయులపై అమానుషంగా లాఠీచార్జి చేయించిన అడిషనల్ రిటర్నింగ్ ఆఫీసర్ అశోక్ చక్రవర్తి , నారాయణఖేడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్ రెడ్డి, నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ చరణ్ రెడ్డి లపై చర్య తీసుకోవాలని మే 15న ప్రధాన ఎన్నికల అధికారికి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ లేఖ రాసిందన్నారు. అధికారులపై చర్యకు సమగ్ర రిపోర్టు కోరుతూ మే 18 న ఎన్నికల కమిషన్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి కి లేఖ పంపిందన్నారు. ఎన్నికల కమిషన్ లేఖ పంపి 12 రోజులైనా ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని అన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఘనంగా సయ్యద్ షాదుల్లా బాబా గౌస్ 11వ ఉర్దూ ఉత్సవాల వేడుకలు



నవతెలంగాణ-మిరుదొడ్డి : దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామంలోని హజ్రత్ సయ్యద్ షాదుల్లా బాబా గౌస్ ఏ పాక్ హసన్ బాబా 11వ ఉర్సు ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి బాబా షాదుల్లా సైలని బాబాలకు గంధం అలంకరణ జెండా ఊరేగింపు జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం విందు ఉందని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము

సమీపిస్తున్న కౌంటింగ్ .. అభ్యర్థుల్లో టెన్షన్

నవ తెలంగాణ - న్యాల్కల్

మండలంలోని జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈసారి పార్లమెంట్ ఎన్నికలు క్రాస్ ఓటింగ్ ఎవరికి మేలు చేకూరుతుందో పలు రాజకీయ పార్టీల కార్యకర్తలు, విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.. జూన్ 4న తేదీ కౌంటింగ్ ఉన్నందున నాయకుల్లో గెలుపులపై గ్రామాల వారీగా అంచనాలు వేసుకుంటున్నారు. కాంగ్రెస్ , బిజెపి , పార్టీల మధ్య ఫలితాలో గట్టి పోటీ ఉండొచ్చంటున్నారు. ఓటర్ల నాడి ఏ పార్టీలకు అనుకూలంగా ఉందో, ఫలితాలు ఎవరికి అనుకూలంగా వచ్చేనో.. ఎవరిని విజయ వరించోనని తెలియాలంటే కౌంటింగ్ వరకు వేచి చూడాల్సిందే .

అధికారుల అలసత్వం

ప్రారంభానికి ముందే గదుల సమస్య

నవ తెలంగాణ - న్యాల్కల్

జూన్ 12న ప్రభుత్వ పాఠశాలలు పున : ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో గదుల సమస్య వెంటాడుతోంది. అధికారులు సరైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఖలీల్ పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏడాదిగా అదనపు గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి అదనపు గది నిర్మాణానికి రూ. 4.98 వేలు ఎంపీడీవో నిధుల నుంచి మంజూరు కాగా అదనపు గదుల పనులు సగం వరకే పూర్తయ్యాయి. జిల్లా కలెక్టర్ జూన్ 5 నాటికి పాఠశాలలు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు చేసినా అధికారుల్లో మార్పు లేదు. పాఠశాలల్లో గదుల కొరత తీరడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు పర్యటిస్తేనే పనులు



ముందుకు సాగే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. లేకుంటే వర్షాకాలంలో పాతవి గదులు పాడైపోవడంతో విద్యను బోధించడానికి ఉపాధ్యాయులు ఇక్కట్లు పడాల్సి వస్తుందంటున్నారు.

చేర్యాల ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాలి

ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు

ఆముదాల రంజిత్ రెడ్డి

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంత విద్యార్థులకు అన్యాయం చేస్తూ చేర్యాల లో ఉన్న భవనాన్ని పక్కజిల్లా లోని నర్మెట్ట గురుకుల పాఠశాలకు కేటాయించడం సరికాదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు ఎస్ఎఫ్ఐ చేర్యాల పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం పట్టణ కేంద్రంలో జరిగింది. సమావేశంలో రంజిత్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇదే భవనంలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాల ను సిద్దిపేట జిల్లాలోని మిట్టపల్లి కి తరలించి ప్రస్తుతం నర్మెట్ట గురుకుల పాఠశాలకు కేటాయించి చేర్యాల ప్రాంతంలో ఉన్న విద్యార్థులను మోసం చేస్తున్నారని తెలిపారు. చేర్యాల ఎస్సీ హాస్టల్ కు సొంత భవనం లేదని పలుమార్లు కలెక్టర్ కు విన్నవించామని, ఈ ప్రాంత విద్యార్థులకు వసతులు కల్పించకుండా వేరే జిల్లా విద్యార్థులకు ఎలా అలాట్ చేస్తారని ప్రశ్నించారు. దీనిపైన జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. లేనియెడల చేర్యాల ప్రాంతంలో ఉన్న విద్యార్థులు ఐక్యం



చేసి జిల్లా అధికారుల కార్యాలయం ముందు విద్యార్థులతో పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు రాకేష్ రెడ్డి,మహేష్,అనిల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహా వేడుకలలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్



నవతెలంగాణ - జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలోని వివాహ విందు వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై నరోత్తం ఆశీర్వదించారు .గురువారం హైదరాబాద్ చందానగర్ లోని క్రిస్టల్ గార్డెన్స్ లో జరిగిన ఝరాసంఘం మండలం గినియార్ పల్లి గ్రామం యం.పీటర్ లాలప్ప మనవరాలి వివాహానికి,జహీరాబాద్ పట్టణంలోని పి.వి.ఆర్.గార్డెన్ లో జరిగిన ఝరాసంఘం మండలం కుప్పానగర్ గ్రామం బి.సంగయ్య కుమార్తె వివాహాని కీ హాజరు అయి నూతన వదువరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ శంకర్, యం.జైపాల్,సామెల్,రాజు, సంగమేశ్వర్,దశరథ్,నర్సింలు, పవన్,ఇజ్రాయెల్ పాస్టర్, మోజెస్,తదితరులు పాల్గొన్నారు

నాన్ సిఓఇలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-సిద్ధిపేట

జిల్లా లోని సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ కోర్సులలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను కోరుతున్నామని టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఐ ఎస్ జిల్లా సమన్వయ అధికారిని కె నిర్మల తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ 2023-24 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులై, ఆసక్తిగల బాల బాలికలు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉచిత విద్య, వసతి, పుస్తకాలతోపాటు ఇతర సదుపాయాలు కల్పించబడుతాయని పేర్కొన్నారు. పూర్తివివరాల కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ డాట్ టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ఈఐఎస్ డాట్ కం వెబ్ సైట్ని సంప్రదించాలని తెలిపారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మి కి మెరుగైన వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. బుధవారం రాత్రి ఎన్ఎస్‌యుఐ మండల అధ్య క్షడు, వెంకటరావుపేట గ్రామానికి చెందిన బెజ్జన మైన ప్రవీణ్ తల్లి బి. లక్ష్మి గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేటలోని లోహిత్ సాయి హాస్పటల్లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకొన్న కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ భాస్కర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ కో ఆర్డినేటర్ చెరుకు విజయ రెడ్డి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి కుమార్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, తుక్కాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గా దాసరి ఏగొండ స్వామి ఎన్నిక



నవతెలంగాణ-గజ్వేల్

డిబిఎఫ్ రాష్ట్ర 4వ మహసభ హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. మహసభలో మరోసారి రాష్ట్ర కార్యదర్శి గా కొనసాగిస్తూ డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి కొరవి వినయ్ కుమార్ నియమితులయ్యారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం పటిష్టంగా పని చేయాలని రాజ్యాంగంలో బాబా సాహెబ్ అంబేద్కర్ మానవ సమాజం మనుగడకు అన్ని కల్పించారని, ప్రస్తుతం వాటిని తెలుసుకుంటూ సమాజానికి తెలుపుతూ ముందుకెల్లాలని మహసభ తీర్మానం చేసినట్లు స్వామి తెలిపారు. తనమీద నమ్మకం ఉంచి మరోసారి రాష్ట్ర కార్యదర్శి గా అవకాశం కల్పించిన డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరవి వినయ్ కుమార్,జాతీయ ప్రదాన కార్యదర్శి మెలం బాగ్యారావు,రాష్ట్ర అద్యక్షులు రౌతు రమేష్,జాతీయ కార్యదర్శి పి శంకర్ హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

పంచాయతీల్లో వెంటాడుతున్న సమస్యలు

నిధులు లేక అధికారుల అవస్థలు

ప్రభుత్వం నిధులు ఇవ్వాలి

జిల్లా అధికారులు దృష్టి సారిస్తే మెరుగు పాలన

నవ తెలంగాణ - న్యాల్కల్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి...ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలో పాలన నామమాత్రంగానే కొనసాగుతున్నదని అధికారులు అంటున్నారు ప్రజల కనీస సౌకర్యాలు విద్యుత్ , తాగునీరు , పారిశుద్ధ్యం ,



పనులు గ్రామాల్లో తిష్ట వేస్తున్నాయి ఎన్నికల కోడ్ ఆటంకం కలిగించింది. మండలంలో గ్రామాల్లో సమస్యల పట్టింపు లేనట్లు ప్రత్యేక అధికారులు



పర్యవేక్షణ కొరవడిందని విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీలో సమస్యలు పేరుకపోతున్నా ప్రత్యేక అధికారులు సతమతమవుతున్నారు. నిధులు లేక పరిష్కారానికి నోచుకోవడం లేదు. దీంతో ప్రజలు మండిపడుతున్నారు. అరకొర నిధులతో నిత్యం గ్రామాల్లో పనిచేసే పారిశుధ్య కార్మికులకు జీతాలు రావడంలేదని మొరపెట్టుకుంటారు ..